నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శుక్రవారం । 11 । అక్టోబర్ । 2024 । పేజీలు : 20

## దుర్గామాతగా శ్రీ భద్రకాళి అమ్మవారు



2 లో

# మళ్లీ రావమ్మా!



- వర్షాన్ని లెక్క చేయకుండా
- ఊరూవాడా సద్దుల సంబరాలు
- ఆడిపాడిన మహిళా లోకం
- గంగమ్మ చెంతకు గౌరమ్మ

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 10: అలంకరించిన బతుకమ్మలు పుట్టింటికి వచ్చిన ఆడబిడ్డల చేతుల్లో అమరిపోయాయి. ఎనిమిది రోజుల పాటు బతుకమ్మ జరుపుకున్న మహిళలు గురు వారం చివరి రోజు వర్షాన్ని కూడా లెక్కచేయకుండా ఏడాది కి ఒకసారి వచ్చే సద్దుల బతుకమ్మ వేడుకలు మిగతా 2లో..

## బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

రైతు రుణమాఫీ పై క్లారిటీ

రెండు లక్షల పైబడిన రైతులకి రుణమాఫీ పై మార్గదర్శకాలు

8 లో





## కాళేశ్వర దేవస్థానం అభివృద్ధికి అంచనాలు సిద్ధం చేయండి

అధికారులతో సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

5 లో

## సద్దుల బతుకమ్మ సంబరాల్లో అపశృతి విద్యుత్ షాక్‌తో ఒకరి మృతి



2 లో

## రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రాముఖ్యత నిస్తుంది



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 10,మేజర్ న్యూస్(సూర్య):యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పథకం ( ఐఆర్ఎస్) కింద స్టేషన్ ఘనపూర్ కు స్కూల్ కాంప్లెక్స్ మంజూరు అయిందని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ గురువారం తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కింద విద్యాశాఖ ఆధ్వర్యంలో మొదటి పేస్ క్రింద 28 ప్రాంతాలలో స్కూల్ కాంప్లెక్స్ లు మంజూరు కాగా అందులో జనగామ జిల్లాలోని స్టేషన్ ఘన్పూర్ ఒకటని కలెక్టర్ తెలిపారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు కడియం శ్రీహరి కృషితో స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టనున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న దని అందులో భాగంగా ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీస్ నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించాలనే గొప్ప ఉద్దేశ్యంతో రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసి వసతులు కల్పిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు.

## వైభవంగా గంగమ్మ ఒడిలోకి చేరిన గౌరమ్మ



ఇనుగుర్తి, అక్టోబర్ 10, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రజలు జరుపుకునే అతిపెద్ద పండుగ బతుకమ్మ.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ఇతర రాష్ట్రాలకు తెలియజేస్తూ తొమ్మిది రోజుల పాటు అంగరంగ వైభవంగా బతుకమ్మ పండుగను జరుపుకుంటారు.చివరి రోజు 9వ రోజు అయిన సద్దుల బతుకమ్మ సందర్భంగా ఇనుగుర్తి గ్రామ ఆడపడుచులు,మహిళలు,ఆడపిల్లలు రంగురంగు పూలతో 9 దొంతరలుగా బతుకమ్మలను అలంకరించి,నూతన వస్త్రాలు ధరించి ప్రతి వీధి వీధి నుండి సమూహంగా బయలుదేరి సమీప చెరువు ప్రాంగణానికి చేరుకొని అమ్మలక్కలు అందరూ ఒకచోట చేరి బతుకమ్మలన్నింటిని ఒక దగ్గర పేర్చి ప్రత్యేకంగా ఇంటి నుండి తీసుకొని వచ్చిన పెరుగు అన్నం,చింతపండు అన్నం,నువ్వుల అన్నం,కొబ్బరి అన్నం,నిమ్మకాయ అన్నం వంటి ఐదు రకాల నైవేద్యాలను సమర్పించి గౌరీ దేవిని పూజించారు.అనంతరం బతుకమ్మ పాటలతో,జానపద గేయాలతో,మహిళల కోలాటాల నడుమ ఆడుతూ పాడుతూ కులాలకు అతీతంగా,పేద ధనిక తారతమ్యం లేకుండా,చిన్న పెద్ద అందరు కలిసి ఆనందంగా బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు.తర్వాత బతుకమ్మలను గంగమ్మలో నిమజ్జనం చేశారు.

## సద్దుల బతుకమ్మ సంబరాల్లో అపశృతి

### విద్యుత్ షాక్‌తో ఒకరి మృతి

నెక్కొండ, అక్టోబర్ 10: నెక్కొండ మండలం అలంకాని పేటలో సద్దుల బతుకమ్మ సంబరాల్లో అపశృతి చోటు చేసుకుంది. బతుకమ్మ సంబరాల కోసం ఏర్పాటు చేసిన సీరియల్ బల్బులు తెగిపడి గ్రామానికి చెందిన చీకటి యాకయ్య(41) అనే వ్యక్తి మృత్యువాత పడ్డాడు. గ్రామస్తుల కథనం ప్రకారం.. సద్దుల బతుకమ్మ సంబరాలకు చీకటి యాకయ్య తన కుటుంబ సభ్యులతో కలిసి చెరువు దగ్గరికి వెళ్ళాడు. ఏడాది వయసున్న మనవడిని ఎత్తుకొని చెరువు కట్ట పై నడుస్తుండగా జారి పడ్డాడు. చేతిలో ఉన్న బాబు దూరంగా పడి పోగా శేషయ్య సీరియల్ బల్బులకు ఆకడంతో తీగలు తెగి పడి యాకయ్యకు విద్యుత్ షాక్ తగిలింది. అపస్మారక స్థితిలోకి వెళ్ళగా చికిత్స నిమిత్తం నెక్కొండకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు. సద్దుల బతుకమ్మ సంబరాలకు వెళ్లిన వ్యక్తి కళ్ళ ముందు మృత్యువాద పడడంతో ఆ కుటుంబంతో పాటు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనలో మనవడు ప్రాణాలతో బయటపడం కోసమెరుపుగా చెప్పవచ్చు. మృతుడికి భార్య లలిత, ఇద్దరూ వివాహిత కుమార్తెలు ఉన్నారు.

# మళ్లీ రావమ్మా!

మొదటి పేజీ తరువాయి..

సంబరంగా జరుపుకోవాలని ఊరూవాడా సద్దుల బతుకమ్మ పండుగ ను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే పేర్చిన బతుకమ్మ లకు ఇళ్లలో పూజు చేశాక ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ ప్రాంగణాలకు చేరుకొని





బతుకమ్మలను పెట్టి చుట్టూ ఆట పాటలతో సందడి చేశారు. అనంతరం నిమజ్జనం చేసి బతుకమ్మ మళ్లీ రావమ్మ అని వేడుకున్నారు. వాయినాలు ఇచ్చి పుచ్చుకుని ఇళ్లకు





పయనమయ్యారు.







## దుర్గామాతగా శ్రీ భద్రకాళి అమ్మవారు

హనుమకొండ, అక్టోబర్ 10, మేజర్ న్యూస్: శ్రీ భద్రకాళి అమ్మ వారు గురువారం దుర్గ మాతగా భక్తులకు దర్శనం ఇచ్చారు. వరంగల్ నగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవ స్థానంలో దేవి శరన్నవ రాత్రులు గురువారం నాటికి ఎనిమిదవ రోజు కు చేరుకున్నాయి. ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం నిర్వర్తించిన అనంతరం దేవాలయ అర్చకులు అమ్మ వారిని దుర్గ మాతగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతిక బతుకమ్మ

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### పలు ప్రాంతాల్లోబతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న కలెక్టర్



వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 10, మేజర్ న్యూస్: తెలంగాణ పండుగలో బతుకమ్మ కు ప్రత్యేక స్థానం ఉందని, మన పండుగ మన సంస్కృతికి, ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.చివరి రోజు సద్దుల బతుకమ్మ పర్వదినం సందర్భంగా గురువారం వరంగల్ నగరం లోని జక్కలొద్ధి, ఉర్స్ రంగ లీల మైదానం, చిన్న వడ్డేపల్లి, జెమిని టాకీస్ ముందు ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన సద్దుల బతుకమ్మ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు మహిళలతో కలిసి కలెక్టర్ పాల్గొని ఆడి పాడుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిక బతుకమ్మ అని అన్నారు. గౌరీ మాత ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఈ పండుగను జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కలెక్టర్ సత్య శారద శుభాకాంక్షలు తెలిపారు.అంతకుముందుమహిళలు ప్రశాంత వాతావరణంలో బతుకమ్మ సంబరాలను జరుపుకొనుటకు జిల్లా యంత్రాంగం తరుపున చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## నిరుపేద యం.బి.బి.యస్ విద్యార్థినికి అల్లం బాలిరెడ్డి అండ

### కోర్సు పూర్తయ్యే వరకు అండగా ఉంటానని హామీ



గీసుగొండ అక్టోబర్10 మేజర్ న్యూస్ (సూర్య): మండలములోని మచ్చాపూర్ గ్రామానికీ చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన నమిండ్ల రవి-సునీత కుమార్తె సుష్మా స్వరాజ్ ఇటీవలి వెలువడిన నీట్ పరీక్షలో స్టేట్ ర్యాంక్ 7067 సాధించి వికారాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించిన విషయం స్థానిక గ్రామ కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి కి తెలుపగా, సుష్మా స్వరాజ్ కుటుంబ ఆర్థిక పరిస్థితిని అల్లం బాలిరెడ్డి కి ఆయన వివరించారు.మా నాన్న ఆటో నడుపుకుంటూ నన్ను చదివించారు అని సుష్మా స్వరాజ్ తెలుపగా చలించిన బాలిరెడ్డి బుక్స్,హాస్టల్ ఫీజు,ఇతర అవసరాలకు 25 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.చదువు పూర్తి అయ్యే వరకు ప్రతి సంవత్సరం కూడా 25 వేల చొప్పున అందిస్తానని బాలిరెడ్డి తెలిపారు.ఈకార్యక్రమంలో మంద రమేష్,మర్రి రాజలింగం, కునూరు వీరభద్రయ్య పాల్గొన్నారు.

## భజన పోటీల్లో విజేత గా పులిగిల్ల జట్టు



గణపురం అక్టోబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండలం చెల్పూర్ చౌరస్తా దుర్గమాతా మంటపం వద్ద కమిటీ ఆధ్వర్యంలో(వైకుంఠం మూల )సగర వీధిలో నిర్వహించిన భజన పోటీల్లో పులిగిల్ల,బృందం ప్రథమ బహుమతి, పొందగా మొగుళ్లపల్లి ద్వితీయ, వెంకటేశ్వర పల్లి, తృతీయ, స్పెషల్ గా ఇసిపేట గ్రామ (మహిళ బృందం )పత్తిపాక,, సుల్తాన్ పూర్ బృందాలు నిలిచాయి. ఈ కార్యక్రమం లో భజన కళాకారుల సంఘం అధ్యక్షులు, జెట్టి, కనకరాజు,పంగునూర్,సంతోష్, ముకిరాల, తీరుపతి రావు,నడిపెల్లి, దేవేందర్ రావు,చిట్టి, శంకర్,ఎంజల, కుమార్,చిట్టి, రమేష్, ఆఫ్జల్, దేవేందర్,మధుకర్, సాంబయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వీధులను శుభ్రం చేసిన వయోవృద్ధులు



చెన్నారావుపేట అక్టోబర్ 10 (సూర్య మేజర్ న్యూస్): సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా చెన్నారావుపేట గ్రామంలో వయో వృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం గ్రామంలోని ప్రధాన రహదారి, అలాగే వీధులను శుభ్రంగా ఊడ్చి చెత్తను తొలగించారు.ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఈగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి, కవి ములుక సాంబయ్య, సంఘ సభ్యులు కంది నారాయణరెడ్డి, వరంగంటి మల్లయ్య, పత్తి సంజీవరెడ్డి వరంగంటి కమారస్వామి, గట్ల కృష్ణయ్య, ములుక అయిలయ్య, సిద్ధ కుమారస్వామి, తాళ్లపల్లి కొమ్మాలు, కాసుల ఉపేంద్ర చారి, సభ్యులు పాల్గొన్నారు.

# బతుకమ్మ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నెక్కొండ, అక్టోబర్ 10 : నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలో గురువారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బతుకమ్మ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. చంద్రుగొండ గ్రామంలో బక్కి ఎల్లయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు మాజీ జడ్పిటిసి బక్కి కవిత అశోక్, బక్కి రాజేందర్ బక్కి నరేష్ లు ఏర్పాటు చేసిన బతుకమ్మ తల్లి విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించి ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ,నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయి కృష్ణ ,కేవీ సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, మామిళ్ల మల్లారెడ్డి ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, కిసాన్ సెల్ అధ్యక్షులు గై లక్ష్మణ్ , షేక్ షబ్బీర్ ,పోలిశెట్టి బాను ,చంద్రుగొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోక అనిల్, నాయకులు తమిశెట్టి సాంబయ్య, వడ్డే సురేష్, బక్కి కుమారస్వామి, పున్నం శ్రవణ్ రెడ్డి,. పోకల ముని మామిళ్ల చిన్న మల్లారెడ్డి ,దాసరి సంపత్, అనుముల సోమిరెడ్డి, కన్నె వెంకన్న, మహిళా సంఘం అధ్యక్షురాలు నల్లపు స్వరూప, దొంగరి స్వర్ణ , నర్సింగోజు విజయ తదితరులు పాల్గొన్నారు



# అంబేద్కర్ జీవిత స్ఫూర్తితోనే ఉద్యోగం సాధించా



### చదువులో ఎన్నో ఆటుపోట్లు

### ఇంటర్ వరకు సోషల్ వెల్ఫేర్ లోనే చదువు

### చదువుకి పేదరికం అడ్డు రాదని నిరూపించాడు

కమలాపూర్ అక్టోబర్ 10 మేజర్ న్యూస్ సూర్య :ఎన్ని కష్టాలు ఎదురైనా ఎదుర్కొని నిలబడితే విజయం తప్పక వరిస్తుందని నమ్మి అంబేద్కర్ జీవితాన్ని ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో చదివి డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్ గా ఎంపికయ్యాడు ఓ యువకుడు. వివరాలు చూస్తే హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని గూనిపర్తి గ్రామానికి చెందిన ముత్యాల భూషణం - భాగ్య దంపతులకు ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇంట్లో పెద్ద కుమారుడైన ముత్యాల అరుణ్ కుమార్ కి చదువు పట్ల మక్కువ ఎక్కువ. చదువు పట్ల మక్కువ ఉన్న అరుణ్ కుమార్ ని ప్రైవేటు పాఠశాలలో చదివించే స్తోమత లేక సోషల్ వెల్ఫేర్ లో ఇంటర్మీడియట్ వరకు చదివించారు. డిగ్రీ హనుమకొండ లోని ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాల, బీఈడీ వరంగల్, పీజీ ఉస్మానియా యూనివర్సిటీ లో పూర్తి చేశాడు. ప్రస్తుతం పీహెచ్డీ కాకతీయ యూనివర్సిటీలో చదువుతున్నాడు. కొద్ది రోజుల క్రితం వెలువడిన డీఎస్సీ ఫలితాలలో ఉత్తమ ర్యాంకు సాధించి సోషల్ విభాగంలో స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగం సాధించాడు.

ముత్యాల అరుణ్ కుమార్ ప్రభుత్వ ఉద్యోగం సాధించడంతో స్నేహితులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించినందుకు చాలా సంతోషంగా ఉంది. చదువు పట్ల మక్కువతో ఆర్థికంగా ఎన్ని ఆటు పోట్లు ఎదురైనా ఎదుర్కొని బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాను. నా చదువు కి ప్రోత్సాహం అందించిన నా తల్లిదండ్రుల కష్టాన్ని వమ్ము చేయకుండా చేశాను. మా గ్రామంలో నా తల్లితండ్రుల పేరు నిలబెట్టాను చాలు.

## ట్రాక్టర్ డబ్బాను దొంగిలించిన వ్యక్తి అరెస్టు



మొగుళ్ళపల్లి మేజర్ న్యూస్ (సూర్య): ట్రాక్టర్ డబ్బా ను దొంగిలించిన వ్యక్తిని అరెస్టు చేసి, డబ్బాను స్వాధీనం చేసుకున్నట్లు చిట్యాల సిఐ మల్లేష్ తెలిపారు. గురువారం మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో మాట్లాడుతూ గత ఏడాది ఫిబ్రవరిలో మండ లంలోని గణేష్ పల్లి గ్రామానికి చెందిన చెందిన ఒళ్ళల రాజనారాయణకు చెందిన ట్రాక్టర్ డబ్బా తన వ్యవసాయ భావి పొలం వద్ద ఉంచగా అపహరణకు గురైనట్లు తెలిసింది. ఈ క్రమంలో కేసు నిమిత్తం దర్యాప్తు చేపట్టగా ఎస్సై బి అశోక్ ఆధ్వర్యంలో కేస్ చేదిస్తుండగా మండలంలోని బద్దం పల్లి గ్రామానికి చెందిన యాల్ల చిరంజీవి అనుమానస్పందంగా కనిపించడంతో ఆదుపు లోకి తీసుకుని విచారించగా ట్రాక్టర్ ట్రాలీ దొంగతనం తానే చేశాననే విషయం వెలుగులోకి వచ్చింది అన్నారు. నిందితుని అదుపులో తీసుకొని అరెస్టు చేసి ట్రాలీ స్వాధీనపరచుకున్నామని తెలిపారు. ఈ కేసు విషయం లో విశేషంగా కృషి చేసిన హెడ్ కానిస్టేబుల్ సారంగపాణి, హోంగార్డు రవి లకు సీఐ రివార్డులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అశోక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పరపల్లిలో అతి పెద్ద బతుకమ్మ

చెన్నారావుపేట అక్టోబర్ 10 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో అతి పేద్ద బతుకమ్మను పేర్చారు. గురువారం సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని గ్రామ మాజీ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి ఇంటి వద్ద ఆయన సతీమణి పెరుమాండ్ల మానస వివిధ రకాల పూలను పెద్ద ఎత్తున సేకరించి అతి పెద్ద బతుకమ్మను చేర్చింది. ఈ బతుకమ్మ గ్రామంలోని పలువురిని ఆకట్టుకుంది. అనంతరం అతి పెద్ద బతుకమ్మను తీసుకెళ్లి స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు.

# మావోయిస్టుల కదలికలపై నిఘా పెట్టాలి





### జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే

### అడవి ముత్తారం పోలీసు స్టేషన్ ఆకస్మిక తనిఖీ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి (మహా ముత్తారం) అక్టోబర్ 10 మేజర్ న్యూస్: మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. గురువారం ఎస్పీ అడవి ముత్తారం పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది పని తీరు తెలుసుకుని, సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. పోలీసులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్లోని సిబ్బంది వివరాలు, రికార్డుల నిర్వహణ, పిఎస్ కేసుల స్థితిగతులు, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు, శాంతిభద్రతలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాలనూ ఎస్ ఐ మహేందర్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా యువతను నిర్వీర్యం చేస్తున్న గంజాయి, పేకాట పై ఉక్కుపాదం మోపాలని ఎస్పీ అన్నారు. అలాగే పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా పనిచేయాలని ఎస్పీ ఆదేశించారు. మండలంలో మావోయిస్టులు ఎలాంటి చర్యలకు దిగకుండా పటిష్ఠ చర్యలు



తీసుకోవాలని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ కేసులను సత్వరం పరిష్కరించాలని, పోలీస్ స్టేషన్ లోని రికార్డులను ఫైళ్లను సక్రమంగా నిర్వహించాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పీ జి. రామ్మోహన్ రెడ్డి, కాటారం సీఐ నాగార్జున రావు, స్థానిక ఎస్ఐ మహేంద్ర కుమార్, సీసీ ఫసియొద్దీన్, పోలీసు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సిద్దేశ్వర ఆలయంలో దుర్గామాత అవతారంలో అమ్మవారు



చెన్నారావుపేట అక్టోబర్ 9 (సూర్య మేజర్ న్యూస్): దుర్గామాత అవతారంలో దుర్గాదేవి అమ్మవారు దర్శనమిచ్చారు. గురువారం చెన్నా రావు పేట మండల కేంద్రం లోని శ్రీ సిద్దేశ్వర ఆలయంలో దుర్గాదేవి అమ్మవారిని దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయ అర్చకులు బిక్షమయ్య శాస్త్రి, గణేష్ శాస్త్రి, సాయి శాస్త్రిలు దుర్గామాత అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భం గా భక్తులు దుర్గాదేవి అమ్మవారికి తమ మొక్కులను చెల్లించుకున్నారు.

## దుర్గామాత అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు



రాయపర్తి అక్టోబర్ 10(మేజర్ న్యూస్ సూర్య): దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం దుర్గ మాత అవతారంలో దుర్గాదేవి భక్తులకు దర్శనం ఇచ్చారు మండలంలోని కొండూరు కాట్రపల్లి మొరిపిరాల తిరుమలాయపల్లి గన్నారం గ్రామాలలో ప్రత్యేక మండపాలలో ప్రతిష్టించిన దుర్గాదేవి విగ్రహానికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాన్ని సమర్పించారు మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని ఏర్పాటు చేసిన దుర్గాదేవి ప్రతిష్టాపన మండపాలలో భక్తులు దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉంటూ పాడి పంటలను చల్లగా చూడాలని ఆ దుర్గాదేవిని వేడుకున్నట్లు భక్తులు తెలిపారు ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు మొగ్రి రాజేందర్ సంధ్య గుండ్లపల్లి సుమన్ స్వప్నకొనుకోటి అశోక్ కవిత రేణుక యాక లక్ష్మి ఉప్పలయ్య యాకమ్మ రాణి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# గంగను చేరిన గౌరమ్మ...

### భక్తి ప్రపత్తుల నడుమ సద్దుల బతుకమ్మ

### పూల సింగిడులైన పల్లెలు

రాయపర్తి అక్టోబర్ 10 (మేజర్ న్యూస్ సూర్య): రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దంలా నిలిచే సద్దుల బతుకమ్మ పర్వదిన వేడుకలు గురువారం మండల వ్యాప్తంగా అత్యంత వైభవోపేతంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని 40 గ్రామ పంచాయతీల పరిధిలో సకల వర్గాల ప్రజలు సద్దుల బతుకమ్మ పర్వదినం నేపథ్యంలో వేకువజామున నిద్ర లేచి ఇల్లు వాకిళ్ల శుభ్రం చేసుకుని రంగవల్లులతో తీర్చిదిద్దారు. సాంప్రదాయ వస్త్రధారణలో తెలంగాణ ఆడపడుచులు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. సాయంకాలం మంగళ వాయిద్యాలు డప్పు చప్పులు బ్యాండ్ మేళాలు డీజే సౌండ్ లతో గ్రామాల ప్రధాన రహదారి గుండా ర్యాలీగా జలాశయాలకు చేరుకున్నారు. బతుకమ్మ మైదానంలో బతుకమ్మలను చేర్చి మహిళలంతా బతుకమ్మ పాటలు పాడుతూ సామూహిక నృత్యాలు చేశారు. ఒకే సి పువ్వేసి చందమామ...... ఒక్క జాము ఆయే చందమామ.... శివ పూజ వేళాయ చందమామ.... శివుడు రాకపోయే చందమామ అంటూ ఆడి పాడారు. తెలంగాణ బానిని వినిపిస్తూ జానపద గేయాలకు నృత్యాలు చేశారు అనంతరం పోయిరా గౌరమ్మ పోయిరావమ్మా...



మల్లొచ్చే ఏటికి మళ్ళీ రావమ్మా అంటూ నిమజ్జనం చేసి వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. సద్దుల బతుకమ్మ పర్వదినం నేపథ్యంలో మండలంలోని గ్రామాలన్నీ పూలసింగుడు లను తలపించగా ఆడబిడ్డల రాకతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఎస్సై కొంగ శ్రవణ్ కుమార్ సారధ్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో పోలీసులు గస్తీలు నిర్వహించారు.





## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

రాయపర్తి (అక్టోబర్ 10 మేజర్ న్యూ సూర్య): మండల కేంద్రం కొత్త రాయపర్తి కాలనీకి చెందిన గారె బాబు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా గురువారం యువశక్తి యువజన సంఘం సభ్యులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 17,816 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, సంఘం అధ్యక్షుడు గారె వెంకట్ మహరాజ్, ప్రధాన కార్యదర్శి గారె మధు, గౌరవ అధ్యక్షుడు మాచర్ల పరమేశ్వర్, గారె బాబు, పెద్దలు గారె సంపత్, కంజర్ల శ్రీను, యాకయ్య, యాకుబ్, మహేందర్, బడితపురం రాజు, సభ్యులు రామకృష్ణ,నరేష్, దయాకర్, సాగర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# కాళేశ్వర దేవస్థానం అభివృద్ధికి అంచనాలు సిద్ధం చేయండి

## అధికారులతో సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి అంచనాలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐ.డి.ఓ.సి కార్యాలయంలో దేవాదాయ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు కాళేశ్వర క్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు చేసిన సలహాలు, సూచనలు మేరకు దేవస్థానం అభివృద్ధికి సంబంధించి కార్యాచరణ నివేదికలను త్వరితగతిన సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.గోదావరి నదిలో భక్తులు వ్యర్థాలు వేయకుండా చెత్త డబ్బాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే, క్షేత్రంలో వాహనదారుల నుండి టోల్ వసూలు వసూలు ద్వారా వచ్చే ఆదాయంతో ఘాట్ వద్ద పారిశుద్ధ్య పనులు, స్నాన ఘట్టాలు, అస్థికలు నిమజ్జనం ఘాట్ వద్ద విడిచిన బట్టలు, వ్యర్థాలు ట్రాక్టర్ ద్వారా తరలించేందుకు, పారిశుద్ధ్య కార్మికులు నియామకాలు చేపట్టేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. పిండప్రదానాలు భద్రపరచేందుకు ప్రత్యేకంగా లాకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సులబ్ కాంప్లెక్స్ నుండి మురుగునీరు గోదావరిలో కలువకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవాలయ పరిసరాల్లో శివనామం మార్మోగేల్ మ్రోగేలా ఏర్పాటు చేయాలని సూచించారు. గోదావరి వద్ద భక్తులు పరిశుభ్రత పాటించే విధముగా అవగాహన కొరకు హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. దేవాలయ ప్రాసిస్త్యాన్ని కాపాడేందుకు భక్తులు దేవాలయ పరిసరాల్లో మద్యం, మాంసాహారం నిషేధమనే తెలియ చేయు హోర్డింగ్స్ ఏర్పాటుతో మహిళలను, పురుషులను పరిశీలించాలని సూచించారు. లైటింగ్, త్రాగునీటి సరఫరాకు ప్రతిపాదనలు అందచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.సోలార్ విద్యుత్, ఆర్ ఓ ప్లాంటు, బయో మరుగుదొడ్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇవ్వాలని అన్నారు. కాళేశ్వరం వచ్చే భక్తులు



ఎక్కడి నుండైనా రూములు బుక్ చేసుకునేందుకు ఆన్లైన్ సేవలను అందుబాటులోకి తేవాలని దేవస్థానం ఈ ఓ ను ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణ రావు, సిపిఓ బాబూరావు, పంచాయతి రాజ్ ఈ ఈ దిలీప్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ నిర్మల, దేవస్థానం ఈ ఓ మారుతి, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

గణపురం అక్టోబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని మైలారం సమీపంలో శుక్రవారం శంకుస్థాపన చేయనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు., బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో అత్యంత ప్రామాణికమైన విద్యను అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో శుక్రవారం గణపురం మండలం, మైలారంలో ప్రతిపాదించిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్టు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం సాయంత్రం మైలారం వద్ద ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం ఉదయం10 గంటలకు మొదటి దశలో చేపట్టనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని కొందుర్గ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. శంకుస్థాపన కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో, ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు.



## తెలంగాణ సామాజిక ఆర్థిక దృక్పథం పుస్తకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: ముఖ్య ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సామాజిక ఆర్థిక దృక్పథం 2024 తెలుగు పుస్తకాన్ని గురువారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన సమగ్ర సమాచారం ఈ పుస్తకంలో పొందుపరిచినట్లు పేర్కొన్నారు. వ్యవసాయం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు ఫార్మాస్యూటికల్స్తో సహా విభిన్న రంగాల ద్వారా రాష్ట్ర ఆర్థిక స్థితిని, రాష్ట్రం యొక్క వ్యూహాత్మక స్థానం, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి మరియు సహాయక విధానాలు గణనీయమైన పెట్టుబడులు, ఆర్థిక వృద్ధి , ఉపాధి అవకాశాలను తెలియ చేస్తూ ప్రణాళికా శాఖ ఈ పుస్తకాన్ని రూపొందించినట్లు ఆయన తెలిపారు.సమగ్ర సమాచారంతో పుస్తక రూపకల్పనలో భాగస్వాములైన అన్ని విభాగాల అధికారులను, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, ముఖ్య ప్రణాళిక అధికారి బాబూరావు, గణాంక అధికారి బి.జవహర్ లాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రోగులకు వైద్య సేవలు సకాలంలో అందించాలి

### డాక్టర్ లు పేషంట్లకు అందుబాటులో ఉండాలి

### అన్నిరకాల మందులు సిద్ధంగా ఉంచుకోవాలి

### వైద్యశాల పనితీరు మెరుగు పరచాలి

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

స్టేషన్ ఘనపూర్, అక్టోబర్10, మేజర్ న్యూస్(సూర్య): రోగులకు వైద్యులు అందుబాటులో ఉండాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్





అన్నారు.స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగాహాజరు రిజిస్టర్, ఓ.పి.రిజిస్టర్ ను పరిశీలించి ఓ.పి.పెంచాలన్నారు. వార్డును సందర్శించి వైద్యం పొందుతున్న 9మంది పేషంట్లతో మాట్లాడారు. వైద్యం అందుతున్నదా, భోజనం, టిఫిన్ సమయానికి అందిస్తున్నారా, అని ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు.హాస్పిటల్ పరిశుభ్రత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. నిరంతరం ఇదే విధంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డీఓ డి.ఎస్.వెంకన్న , డాక్టర్ లు, వైద్య సిబ్బంది ఉన్నారు.

## ఝాన్సీ రెడ్డి ని పరామర్శించిన మండల కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి అక్టోబర్ 10 (మేజర్ న్యూస్ సూర్య) తొర్రూరు మండల కేంద్రంలోని ఇటీవల ఓ ఫంక్షన్ వేదికపై నుండి కిందపడి తన కాళ్లకు గాయాలై తన ఇంటి వద్ద వైద్యుల సమక్షంలో విశ్రాంతి తీసుకుంటున్న పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి గారిని గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కలిసి పరామర్శించారు ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి గారు త్వరగా కోలుకొని తమ యొక్క సేవలను పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు తమ అభిమానులకు అందించాలని కోరారు ఝాన్సీ రెడ్డి గారు త్వరగా కోలుకోవాలని సన్నూరు వెంకటేశ్వర స్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు చేసి తీసుకు వచ్చినటువంటి తీర్థ ప్రసాదాలను మేడం గారికి అందజేశామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి నాయకులు రెంటాల గోవర్ధన్ రెడ్డి విక్రమ్ రెడ్డి ఏసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఉల్లెంగుల నరసయ్య భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాజ వీరు



చెన్నారావుపేట అక్టోబర్ 10 (సూర్య మేజర్ న్యూస్): తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కౌడగాని రాజ వీరును ఎన్నుకున్నారు. మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన కౌడగాని రాజవీరును జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి, జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ లు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర, జిల్లా బాధ్యులకు నా తోటి ఉద్యమకారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యాయామ ఉపాధ్యాయ డీఎస్సీలో నాలుగవ ర్యాంక్ సాధించిన జఫర్గడ్ వాసి శ్రీధర్



జఫర్ గడ్, అక్టోబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం 2024 నిర్వహించిన వ్యాయామ ఉపాధ్యాయ డీఎస్సీ పరీక్షలో జిల్లాలో నాలుగవ ర్యాంక్ సాధించిన శిరంశెట్టి శ్రీధర్. జఫర్ గడ్ మండల కేంద్రానికి చెందిన శిరంశెట్టి శ్రీధర్ ప్రభుత్వం నిర్వహించిన వ్యాయామ ఉపాధ్యాయ డీఎస్సీలో జిల్లాలో నాలుగవ ర్యాంకు సాధించి వ్యాయామ ఉపాధ్యాయుడిగా నియామక పత్రాన్ని బుధవారం హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాన్ని అందుకోవడం జరిగింది. అతని యొక్క గురువు డాక్టర్ వై కళ్యాణ్ కుమార్ ఫిజికల్ డైరెక్టర్ సూచన మేరకు, ఆతని గురువు నిర్వహిస్తున్న ఖ్యాతి స్టడి సర్కిల్ కర్నూలు ఆన్లైన్ క్లాసెస్ విని, గురువు యొక్క సూచనలతో జిల్లా ఫోర్త్ ర్యాంకు సాధించాడు, తన మిత్రుడు డాక్టర్. సోమ నరసయ్య సూచనలతో బీ.పీ.ఇడి, ఎం.పి.ఇడి , ఎన్ఐఎస్ (సి) ప్రసెంట్ల్ ఏ ఏ యు యూనివర్సిటీలో లో పీ.హెచ్డీ చేస్తున్నాడు . డీఎస్సీలో స్కూల్ ఎడ్యుకేషన్ లో పీ.ఇ.టి గా వచ్చినందుకు చాలా సంతోషం వ్యక్తం చేస్తూ నా యొక్క గురులు డాక్టర్ వై.కళ్యాణ్ సార్ కి, పీహెచ్డీ కో -గైడ్ అయినటువంటి ప్రొఫెసర్ రాజేష్ కుమార్ (ఉస్మానియా యూనివర్సిటీ) సార్ గారిక్కి , గురువులందరికీ తల్లిదండ్రులకు స్నేహితులకు ధన్యవాదాలు తెలియజేసుకున్నాడు.



## పూలతో ప్రకృతిని ఆరాదించే పండగ బతుకమ్మ

### మాజీ కార్పొరేటర్ ఉష

వరంగల్ లీగల్ అక్టోబర్ 10: మేజర్ న్యూస్ (సూర్య) వివిధ రకాల పూలతో ప్రకృతిని ఆరాధించే గొప్ప పండగ బతుకమ్మ అని శివనగర్ మాజీ కార్పొరేటర్ శామంతుల ఉషా శ్రీనివాస్ అన్నారు. గురువారం బతుకమ్మ పండగ సందర్భంగా శివనగర్ లో పూలతో బతుకమ్మను అలకరించి మాట్లాడుతూ,బతుకమ్మ పండుగను ప్రత్యేకించి రంగు రంగుల పూలతో,రకరకాల పూలతో,గౌరీదేవిని అలంకరించి, తమ బతుకులు చల్లగా గావుండాలని,తెలంగాణ ఆడబిడ్డలు కోరుకుంటారని అన్నారు. బతుకమ్మలో పూలు ఎలా ఒదిగి వుంటాయో ఆడపడుచులు పులమాదిరిగా,జీవితంలో వొదిగి సుఖసంతోషాలతో వుండాలని కోరారు.తెలంగాణ పండుగల ద్వారా సంస్కృతి, సంప్రదాయాలను తమ ,పిల్లలకు నేర్పించాలన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన గీసుగొండ సీఐ



గీసుగొండ అక్టోబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవల జరిగిన బదిలీలో భాగంగా వరంగల్ సీసీఎస్ లో పనిచేసిన ఏ.మహేందర్ గీసుగొండ సీఐ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సీఐ బాబులాల్ టాస్క్ ఫోర్స్ కు బదిలి అయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఎవరు విఘాతం కలిగించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## హమాలీ కార్మికులకు దుస్తుల పంపిణీ



చిట్యాల, అక్టోబర్ 10 మేజర్ న్యూస్: మండలం కేంద్రంలోని సివిల్ సప్లాయి గోదాం లో పని చేస్తున్న హమాలి కార్మికులకు దసరా పండుగ సందర్భంగా గురువారం దుస్తులను పంపిణీ చేశారు. సివిల్ సప్లాయి గోదాం ఇంచార్జ్ గంగాధరి రాజు హమాలీలకు బట్టలు పంపిన చేశారు. పండుగ సందర్భంగా హమాలి కార్మికులకు గోదాం ఇన్ చార్జ్ గంగాధర్ రాజు దుస్తులు పంపిణీ చేయడంపై హమాలి కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరెపల్లి సమ్మయ్య, శ్రీనివాస్, గుర్రం నర్సయ్య, కటుకూరి కుమార్, మొలుగురి సదయ్య తదితరులు ఉన్నారు.

## అక్కల్ చెడలో దుర్గామాత అవతారంలో అమ్మవారు



చెన్నారావుపేట అక్టోబర్ 10 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో దుర్గామాత అవతారంలో అమ్మవారు గురువారం దర్శనమిచ్చారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పాల్గొని దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బోనగిరి హైమ, శ్రీ కన్య, స్రవంతి, వైష్ణవి, మణికంఠ, వర్షిత, మిన్ను, రిత్విక్, హన్సిక, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ దేశభక్తి భావాలు అలవర్చుకోవాలి

### ఆర్ ఎస్ ఎస్ వరంగల్ విభాగ్ ప్రముఖ్ కర్ణాకర్

### ములుగులో రూట్ మార్చ్



ములుగు, సూర్య ప్రతినిధి అక్టోబర్ 10 (మేజర్ న్యూస్) : కులమత, ప్రాంతాలు ఏవైనా ప్రతి ఒక్కరు భారత దేశం పట్ల ప్రేమ, భక్తిభావం అలవర్చుకోవాలని ఆర్ఎస్ఎస్ వరంగల్ విభాగ్ సంపర్క్ ప్రముఖ్ జూలపల్లి కర్ణాకర్ పిలుపునిచ్చారు. గురువారం ములుగులోని సెయింట్ ఆంథోనిస్ ఉన్నత పాఠశాలలో ఖండకార్యవాహ భాష బోయిన మహేందర్ ఆధ్వర్యంలో జరిగిన విజయ దశమి ఉత్సవ కార్యక్రమంలో కర్ణాకర్ ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. కన్నతల్లి పై చూపించే ప్రేమ వలె పుట్టిన గడ్డపై కూడా అదే స్థాయిలో భావన కలిగి ఉండాలని, స్వదేశీ భావన, మాతృభాష, కుటుంబం, పర్యావరణ పరిరక్షణ తదితర మంచి అలవాట్లను పెంచుకోవాలని యువతకు సూచించారు. ప్రపంచ స్థాయిలో భారతదేశం దిక్సూచిగా ఉండనుందని, ఈ దేశంలో ఉంటూ పొరుగు దేశాలపై ప్రేమ చూపించే వారి పట్ల జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. దేశాన్ని కాపాడుకోవడంలో ఇజ్రాయిల్ పౌరులను చూసి నేర్చుకోవాలన్నారు. భారత్ విశ్వ గురువుగా వెలుగొందుతుందని స్పష్టం చేశారు. అనంతరం ములుగులోని కాలనీలలో ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు పథసంచలనం నిర్వహించారు. మహిళలు చిన్నారులు పూలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రియ నేస్తం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పింగళి నాగరాజు, 156 మంది స్వయం సేవకులు పాల్గొన్నారు.



# బిందు సేద్యంతో అధిక దిగుబడులు



## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

గీసుగొండ అక్టోబర్10 మేజర్ న్యూస్ (సూర్య)మండలం లోని కొనాయ యమాకుల,మొగిలిచర్ల ,ఖిలా వరంగల్ మండలం లోని స్తంభంపల్లి సాగుచేస్తున్న మునగ తోట, క్షేత్రస్థాయిలో బిందు సేద్యం అమలు విధానాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూతక్కువ నీటితో అధిక దిగుబడులు తీసేందుకు బిందు సేద్యం ఎంతగానో ఉపకరిస్తోందని, ఈ పద్ధతి వల్ల నీటిని ఆదా చేయడంతో పాటు అధిక ప్రయోజనాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపార.గీసుగొండ మండలం మొగిలిచర్ల గ్రామంలో, ఖిలా వరంగల్ మండలంలోని స్తంభంపల్లి గ్రామంలో కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులు అమలు చేస్తున్న బిందు సేద్యం విధానాన్ని పరిశీలించి, రైతులతో నేరుగా మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు.బిందు సేద్యం పథకం క్రింద దర ఖాస్తు చేసుకున్న రైతులకు పరికరాలు మంజూరు చేయాలని ఆదేశించారు. బిందు సేద్యం పై అవగాహన కల్పించడంతోపాటు దీనిని సమయానుకూ లంగా ఏలాంటి జాప్యం జరగకుండా అమలుపరచుటకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఉద్యానవన శాఖ, సంబంధిత సేద్య కంపెనీలకు కలెక్టర్ సూచించారు.అనంతరం గీసుగొండ మండలంలోని కోనయమాకుల



గ్రామంలో హార్టికల్చర్ ద్వారా రైతులు సాగు చేస్తున్న మునుగ తోటను కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి సంగీతలక్ష్మి, ఉద్యాన అధికారి తిరుపతి, మైక్రో ఇరిగేషన్ ఇంజనీర్ రామ్ చరణ్, జిల్లా అడిషనల్ డి ఆర్ డి ఓ సెర్ప్, డి ఆర్ డి ఏ తేజ,గీసుగొండ ఇన్చార్జ్ ఎంపీడీవో కమలాకర్, ఏపీవో చంద్రకాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు




## తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలు

## అంగరంగ వైభవంగా ఆటలు కోలాటాలు

ఆత్మకూర్ అక్టోబర్ 10,(సూర్య న్యూస్): సద్దుల బతుకమ్మల వేడుకలను పురస్కరించుకొని ఆత్మకూరు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. గురువారం ఉదయం నుండే మహిళలు తీరొక్క పూలను సేకరించి సుందరంగా బతుకమ్మలను పేర్చి సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో బతుకమ్మలను చేత బూని చెరువుల చెంతకు వెళ్లి మహిళలందరూ ఒకే చోట బతుకమ్మలను పేర్చి ఆటలు పాటలు కోలాటాలతో నృత్యాలు చేశారు. అనంతరం బతుకమ్మలను వెల్లిరా బతుకమ్మ వెళ్లిరా అంటూ మల్లెచ్చే ఏడాదికి మళ్లీ కలుసుకుందాం అంటూ చెరువులలో నిమజ్జనం చేశారు.

కాగా వృత్తి, ఉద్యోగ పరంగా వివిధ ప్రదేశాల్లో స్థిరపడినవారు , ఆడపడుచులు పండుగ పూట సొంత ఇంటికి చేరుకొని బతుకమ్మ పండుగకు బందు వర్గాన్ని, మిత్ర బృందాలను కలుసుకుంటూ తీపి కబుర్లతో మునిగితేలారు, పిల్లలు పెద్దలు బతుకమ్మ వేడుకలకు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## మహాదుర్గ అలంకారంలో
# భ్రమరాంబికాదేవి అమ్మవారు



అయినవోలు మేజర్ న్యూస్ సూర్య అక్టోబర్( 10 )హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రం అయినవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన ఉప దేవాలయమైన శ్రీ భ్రమరాంబిక అమ్మవారి దేవాలయంలో శ్రీ భ్రమరాంబిక అమ్మవారు ఎనమిదవ రోజు మహాదుర్గ అలంకారములో భక్తులకు దర్శనమిచ్చారు. త్రిపురోపనిషత్ పారాయణము, దేవ్యూపనిషత్ పారాయణము, ఆవరణ పూజ, సువాసిని పూజ నిత్యాహ్నికము, శ్రీ సూక్త పారాయణము, మహానైవెద్యము, నీరాజన మంత్రపుష్ప తీర్థప్రసాద వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు,ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్,ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్ శర్మ, వేద పారాయణ విక్రాంత్ వినాయక జోషి అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ పాతర్లపాటి నరేష్ శర్మ నందనం మధు శర్మ పాల్గొన్నారు.

## ఎన్సిసి క్యాంపులో పాల్గొన్న
## మొట్లపల్లి పాఠశాల విద్యార్థులు



మొగుళ్ల పల్లి అక్టోబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య): కాకతీయ విశ్వవిద్యాలయంలో సెప్టెంబర్ 30వ తేదీ నుండి అక్టోబర్ 9వ తారీకు వరకు జరిగిన కంబైన్డ్ ఆన్యువల్ ట్రైనింగ్ క్యాంప్, పదవ తెలంగాణ ఎన్సిసి బెటాలియన్ వరంగల్ ఆధ్వర్యంలో నడిచిన క్యాంపులో మొట్లపల్లి ఉన్నత పాఠశాల లో తొమ్మిదవ తరగతి చదువుతున్న ఎన్సిసి విద్యార్థులు నాగరాజు, కృష్ణమోహన్, కృపాకిరణ్ లు పాల్గొన్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఎన్సిసి చీఫ్ ఆఫీసర్ లింగాల కుమారస్వామి తెలిపారు. ఆయన మాట్లాడుతూ గత 10 రోజులుగా జరిగిన ఎన్సిసి క్యాంపులో డ్రిల్, షూటింగ్, జాతీయ సమైక్యత, రిపబ్లిక్ డే క్యాంపు, మ్యాప్ రీడింగ్, యోగ, ఫీల్ క్రాఫ్ట్, బ్యాటిల్ క్రాఫ్ట్ మొదలగు అంశాలలో శిక్షణ పొందారని ,ఇలాంటి క్యాంపుల ద్వారా సేవాభావం, జాతీయ సమైక్యత, దేశభక్తి, ఫిజికల్ ఫిట్నెస్ పొందడానికి ఎంతో దోహద పడుతుందని, తెలిపారు. ఈ క్యాంపులో పొందిన సర్టిఫికెట్ ద్వారా ఎన్సిసి ఏ సర్టిఫికెట్ పరీక్షకు అర్హత పొందుతారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు, తదుపరి ఎన్సిసి విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా క్యాంపులో పాల్గొన్న ఎన్సిసి క్యాడేట్ లను అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కరుణ, మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, రికార్డ్ అసిస్టెంట్ రవి ప్రసాద్ మరియు విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు అభినందించారు. విద్యార్థులపై మక్కువ చూపించి ఎన్సిసి భాగంలో ప్రోత్సహిస్తున్న కుమార్ స్వామిని గ్రామ ప్రజల అభినందించారు.

# బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

## రైతు రుణమాఫీ పై క్లారిటీ

## రెండు లక్షల పైబడిన రైతులకి

## రుణమాఫీ పై మార్గదర్శకాలు

భీమదేవరపల్లి అక్టోబర్ 10 మేజర్ న్యూస్ : భీమదేవరపల్లి మండలం ములుకనూర్‌లో గురువారం నాడు మంత్రి పొన్నం ప్రభాకర్ బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ ఆడుకునేందుకు చుట్టూరా ఉన్న బండను సమానంగా మలిచి చుట్టూ కంచెతో పాటు శాశ్వతంగా ఉండేలా అంచనాలు రూపోందించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భముగా ముదిరాజ్ కాలనీలో దుర్గాదేవి వద్ద ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆనారోగ్యంతో ఉన్న మాజీ ఎంపిపి కోడూరి సరోజనను పరామర్శించారు.ఈ సందర్భముగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచ్‌లు,ఎంపిటిసిలు





లేకున్నా ప్రభుత్వమే బాధ్యత తీసుకోని వారం రోజుల నుండి అధికారులను అప్రమత్తం చేసి బతుకమ్మకు ఏర్పాట్లు చేశామన్నారు.కెసిఆర్,కెటిఆర్ ఆడాలనుకుంటే రేపు ట్యాంక్‌బాండ్‌పై ప్రభుత్వం నిర్వహిస్తుందని వారు రావచ్చు అని కోరారు.ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం రెండు లక్షల లోపు వ్యవసాయ రుణం ఉన్న వారి మాఫీ చేస్తామని మాట ప్రకారం చేశామన్నారు.రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తిని చేయడమే మా లక్ష్యమన్నారు.రెండు లక్షల పైనున్న వారి విషయం కూడా ప్రభుతంకు ఒక ఆలోచన చేస్తుందన్నారు.రెండు లక్షల పైన ఉన్నటువంటి రుణాలను వారు తీర్చి రెండు లక్షల లోపు వచ్చినట్లయితే వారికి రుణమాఫీపై ప్రభుత్వం పరిశీలిస్తుందని రైతులకు తగిన న్యాయం చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొలుగూరి రాజు,ఆదరి రవీందర్,కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా,చిట్టంపెల్లి అయిలయ్య,ఊసకోయిల ప్రకాష్,డా. ఎదులాపురం తిరుపతి, శ్రీకాంత్ ,రాజు, సురేష్ ,శ్రీను ,కనుకయ్య, కోంరయ్య,సమ్మయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆక్టోబర్ 10,మేజర్ న్యూస్(సూర్య): ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు, జిల్లా కలెక్టర్, గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో (డిఐపిసి) జిల్లా స్థాయి ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ, సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ టీ – ప్రైడ్ స్కీమ్ ద్వారా జిల్లాలోనీ షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టీ) 25 మందికి రూపాయలు–67, 81,379, లక్షలు,షెడ్యూల్ క్యాస్ట్ (ఎస్సి) 02, మందికి రూపాయలు –5,73, 165, లక్షలు, మొత్తం 73,లక్షల 54వేల 544/- రూపాయల నిధుల కేటాయింపు కోసం కమిటీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం (27) మంది ఎస్సి,ఎస్టీ, లబ్ధిదారులకు సబ్సిడీ ఋణాల ప్రతిపాదనలు పంపమన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు పిఎం విశ్వకర్మ, టీ ప్రైడ్, తదితర సౌకర్యాల ద్వారా జిల్లాలోని యువతీ,యువకులు వ్యాపార రంగాల్లో ప్రవేశించి ఉపాధి అవకాశాలను పొందాలని సూచించారు.పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్, పౌల్ట్రీ ఫామ్, రైస్ మిల్లు, జేసిబి, లారీలు, చిల్లి వ్యాపారం తదితర వాణిజ్య వ్యాపారాలు ఉన్నాయని, ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు.యువతి,యువకులు, ప్రజలకు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలపై పూర్తి అవగాహన కల్పించాలని సంబధిత అధికారులకు సూచించారు.భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న గ్రామాల్లో ప్రజలకు తమ పరిధిలో ఉన్న ప్రభుత్వ పథకాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం ఏ.సత్యానారాయణ, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ నరేష్, ఎస్టీ, ఎస్సి,సంక్షేమశాఖల అధికారులు, ఆర్టీవో సాయి చరణ్, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి ఏర్పాటు లక్ష్యాన్ని పూర్తి చేయాలి


### రాష్ట్ర మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్

### ఎల్ఆర్ఎస్ పురోగతి, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ల ఏర్పాటు పై రాష్ట్ర వ్యాప్త మునిసిపల్ కమిషనర్ లు అధికారులతో సమీక్ష





వరంగల్ ప్రతినిధి అక్టోబర్ 10, మేజర్ న్యూస్: ఇందిరా మహిళ శక్తి ఏర్పాటు లక్ష్యాన్ని పూర్తి చేయాలి రాష్ట్ర మునిసిపల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి డిఎంఏ గౌతమ్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పురోగతి ఇందిరా మహిళ శక్తి పథకం లో భాగం గా క్యాంటీన్ ల ఏర్పాటు పై రాష్ట్ర వ్యాప్త మునిసిపల్ కమిషనర్ లు అధికారులతో సమీక్ష నిర్వహించారు.కమీషనర్ క్యాంప్ కార్యాలయం నుండి కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భం గా కమీషనర్ బల్దియా పరిధిలో గల ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ల పురోగతి పై వివరణ ఇస్తూ నగర పరిధి లో 215 స్వయం సహాయక గ్రూపు యూనిట్లు లక్ష్యం కాగా ఇప్పటివరకు 42 యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వ్యక్తిగత యూనిట్ల లక్ష్యం 1318 లక్ష్యం కాగా 409 గ్రూపు లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. నవంబర్ చివరి వరకు పూర్తి చేయనున్నట్లు కమీషనర్ తెలిపారు.బల్దియా వ్యాప్తంగా సుమారు 80 వేల పైచిలుకు దరఖాస్తులు ఎల్ ఆర్ ఎస్ కోసం వచ్చినట్టు చెప్పారు. ఇరిగేషన్, రెవిన్యూ డిపార్ట్మెంట్ ల సహకారం తో నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోనున్నట్లు కమీషనర్ ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమం లో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, టి పి ఆర్ ఓ కోలా రాజేష్ కుమార్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, టి పి ఎస్ లు ఏర్షాద్ శ్రీకాంత్ టి ఎం సి రమేష్ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

### గ్రామాల్లో నెలకొన్న సందడి

### వర్షంతో నిరాశకు గురైన మహిళలు



చెన్నారావుపేట అక్టోబర్ 10 (సూర్య మేజర్ న్యూస్): సద్దుల బతుకమ్మ వేడుకలను మండలంలోని 30 గ్రామాలలోని ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. బతుకమ్మలను ఇళ్లలో నుండి తీసుకువెళ్లే సమయంలోనే వర్షం పడడంతో మహిళలు నిరాశకు గురయ్యారు. అయినా వర్షంలో తడుస్తూ వెళ్లి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. గురువారం గ్రామాల్లోని మహిళలు, యువతులు రంగురంగుల పూలను సేకరించి నూతన వస్త్రాలను ధరించి ప్రత్యేకంగా అలంకరించిన బతుకమ్మలు చేత బూని సమీపంలోని చెరువులు, కాల్వ గట్ల వద్దకు వెళ్లి అంతా ఒకే చోట చేరి బతుకమ్మ ఆటపాటలను ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేశారు. దీంతో గ్రామాల్లో బతుకమ్మ సందడి వాతావరణం కనిపించింది. చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముదసాని సత్యనారాయణ రెడ్డి సతీమణి శారద బతుకమ్మ వేడుకల్లో పాల్గొంది. గ్రామ స్పెషల్ ఆఫీసర్లు ఫణి కుమార్, నల్ల శ్రీవాణి, అంబటి శ్రీధర్ రాజు, మంగీలాల్, మంజిలాల్, రాధిక, పంచాయతీ కార్యదర్శులు బతుకమ్మ ఆడే ప్రదేశాలు, నిమజ్జన ప్రాంతాల వద్ద సిరీస్ లైట్లు, డిజిటల్ లైట్లు, డెకరేషన్, డిజె సౌండ్ లు, తదితర సౌకర్యాలను ఏర్పాటు చేశారు. గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి పోలీసులతో భారీ బందోబస్తును ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల్లోని మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.











## పల్లెల్లో అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ పువ్వుల పండుగ

### బతుకమ్మ ఆట ఆడుతున్న చిన్నారి

### వర్షాన్ని లెక్కచేయకుండా బతుకమ్మ ఆటలు ఆడిన మహిళలు



పరకాల రూరల్ అక్టోబర్ 10 మేజర్ న్యూస్: నడికుడ మండలాల్లోని పలు గ్రామాలలో సద్దుల బతుకమ్మ సంబరాల వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పకృతి సహకరించకున్నా వర్షం పడినా కూడా ఆడపడుచులు ఏడాది కి ఒకసారి వచ్చే సద్దుల బతుకమ్మ పండుగ సంబరంగా జరుపుకోవాలని ఉద్దేశంతో ప్రతి గ్రామంలో తీ రోక పూలతో బతుకమ్మలు పెట్టుకొని రంగురంగుల చిరలతో ముస్తాబయి బతుకమ్మలతో ఒకచోట పెట్టుకొని తెలుగింటి ఆడపడుచులు ఆటపాటలతో కోలాట లతో నృత్యాలతో సంబరాలు జరుపుకున్నారు. ఆడపడుచులకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా పలు గ్రామాలలో పంచాయతీ అధికారులు మరియు గ్రామ పెద్దలు ఏర్పాట్లు చేయడం జరిగింది.



## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



చెన్నారావుపేట అక్టోబర్ 10 (సూర్య మేజర్ న్యూస్): రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం... చెన్నారావుపేట గ్రామానికి చెందిన మండల మల్లయ్య (66) ఈనెల 8వ తేదీన మంగళవారం మొక్కజొన్నలను ఆరబోసుకొని చెన్నారావు పేట వైపు సైకిల్ పై వస్తున్నా డు. జల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ రబ్బాని చెన్నారావుపేట గ్రామం వైపు వస్తూ తన ద్విచక్ర వాహనంతో వెనకాల నుండి వచ్చి సైకిల్ ను ఢీ: కొట్టాడు. ఈ ప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఎంజీఎం కు తరలించగా అక్కడినుండి హన్మకొండ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య ఐలమ్మ, కుమారులు రమేష్, సురేష్, కూతురు రాధికలు ఉన్నారు. మల్లయ్య సద్దుల బతుకమ్మ పండుగ వేళ మృతి చెందడంతో చెన్నారావుపేట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఆంధ్ర సినీ పరిశ్రమ వాదులను

# తెలంగాణ నుండి ప్రారద్రోలండి!



**తెలంగాణ సినీ పరిశ్రమను నటినటులు, కళాకారులను కాపాడండి.!**

**మంత్రి కొండ సురేఖ కు అండగా ఉంటాం..!**

**న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏష బోయిన సాంబయ్య యాదవ్**

హనుమకొండ ,అక్టోబర్ 10 , మేజర్ న్యూస్: ఆంధ్ర సీని పరిశ్రమ వాదులను తెలంగాణ నుండి ప్రార ద్రోలాలని, తెలంగాణ సినీ పరిశ్రమను , కళాకారు లను కాపాడుకొని మంత్రి కొండ సురేఖకు అండగా ఉండాలని న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏష బోయిన సాంబయ్య యాదవ్ అన్నారు. గురువారం హన్మకొండ జిల్లా కేంద్రం లో యాదవుల సమావేశం సామాజిక న్యాయ వేదిక గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు జున్ను సదానందం యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు యే శబోయిన సాంబయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రజలు ఎన్నో పోరాటాలు త్యాగాలు, ఆత్మ బలిదానాలు చేసి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నారని చెప్పారు. విభజన సమయం లో ఉద్యోగులను ఆంధ్ర రాష్ట్రానికి పంపి నప్పటికీ ఆంధ్ర సినీ పరిశ్రమ పారిశ్రామికులు, విద్యా సంస్థలు, వ్యాపారులు, కాంట్రాక్టర్లు ఇక్కడే తిష్ట వేసి తెలంగాణ ప్రజల రక్తాన్ని జలగలా దోచుక తింటూ బలపడి ఇప్పుడు తెలంగాణ మంత్రి కొండ సురేఖ పై పరువు నష్టం అంటూ కోర్టులకు లాగడం తెలంగాణ ప్రజలపై ఆధిపత్యాన్ని చెలాయిస్తూ అవమాన పరుస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు.

ఇక్కడ తెలంగాణ సినీ పరిశ్రమ వాదులకు ఉపాధి అవకాశాలు లేకుండా పోయిందని పేర్కొన్నారు. మన రాష్ట్ర సినీ పరిశ్రమను బ్రతికించు కోవాలంటే ఆంధ్ర సినీ పరిశ్రమ వాదులను రాష్ట్రం నుండి పారద్రోలి తెలంగాణ ప్రజలను సినీ పరిశ్రమ ను కళాకారులు కవులు, రచయితలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో స్పందించి ఆంధ్ర సినీ పరిశ్రమ వాదులను పారద్రోలి తెలంగాణ వాదులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో హన్మకొండ, వరంగల్ ఉమ్మడి జిల్లాలోని యాదవ ప్రముఖులు దేవన బోయిన కుమార్ యాదవ్, బొల్ల చంద్ర మౌళి యాదవ్, ఎల్పులా కన్నయ్య యాదవ్, కోరే రవి యాదవ్ మారబోయిన, రాములు యాదవ్, బొల్లా మురళి యాదవ్, మాధం సాగర్ యాదవ్ తదితరలు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి

## ప్రధాన న్యాయమూర్తి బి.వి నిర్మల గీతాంబా

వరంగల్ లీగల్: అక్టోబర్ 10 :మేజర్ న్యూస్ (సూర్య) మానసికంగా దృఢంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బివి నిర్మల గీతాంబా అన్నారు. జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం (వరల్ మెంటల్ హెల్త్ డే) సందర్భంగా న్యాయ సేవ సంస్థ సదన్ లో గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ మానసిక ఆరోగ్య సమస్యల పట్ల ఓపెన్ మైండ్సెట్ కలిగి ఉండాలని పని ఒత్తిడి, నిద్ర లేమి, ఆహారపు విధానాలలో మార్పులు, నిరంతర విచారం, మానసిక స్థితి మార్పుల వల్ల మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిపారు.మన కుటుంబం, మన మానసిక శ్రేయస్సును మెరుగుపరచడా నికి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. ఈ క్రమంలో వరంగల్ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటరమణ మాట్లాడుతూ మానసిక రోగము మనిషి తను ఏర్పరచుకున్నదే, కానీ దానివలన మనిషి శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా సామాజికంగా కుటుంబ పరంగా బంధుమిత్రుల సంబంధాలతోటి సాధారణంగా ఉండలేకపోతున్నాడని అన్నారు. కాబట్టి శారీరక శ్రమ, మానసిక ప్రశాంతత, ఆహార నియమాలు పాటిస్తూ కుటుంబ, వృత్తి, సామాజిక పరమైన సమస్యలపై అవగాహన చేసుకుని పరిష్కార మార్గంలో పయనించినప్పుడే మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రకాశవంతమైన జీవితాన్ని గడపవచ్చన్నారు. భారతదేశంలో అన్ని రోగాలలో 15 శాతం మానసిక వ్యాధిగ్రస్తులే ఉన్నారని, ఎవరైనా మానసిక సమస్యలతో బాధపడుతున్నట్లయితే 14416 ఫ్రీ డైల్ నెంబర్ కు ఫోన్ చేసి సైక్రియాటిస్ట్ ద్వారా తగిన సలహాలు చికిత్సలు తీసుకోవాలన్నారు. అనంతరం సైకియాట్రిస్టులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ అవగాహన కల్పించారు. అనంతరం ప్రధాన న్యాయమూర్తి జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే వెంకటరమణ ను, సైకియాట్రిస్టులను సన్మానించారు ఈ అవగాహన సదస్సులో వరంగల్ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి మనీషా శ్రావణ్ ఉన్నమ్, వరంగల్, హనుమకొండ జిల్లాల కార్యదర్శులు యం.సాయి కుమార్, జె.ఉపేందర్ రావు, ఇతర న్యాయమూర్తులు, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, డా.గోపాల్ రావు, డా.భరత్ కుమార్ (సైకియాట్రిస్ట్), డా.సయ్యద్ అహ్మద్, డా.ప్రహసిత్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు






# మరియపురంలో వైభవంగా

# సద్దుల బతుకమ్మ వేడుకలు

గీసుగొండ అక్టోబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య) ఆదర్శగ్రామం మరియపురంలో మహిళలు సద్దుల బతుకమ్మ పండుగను వైభవంగా నిర్వహించుకున్నారు.తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామాల్లోని కూడళ్లలో బతుకమ్మలతో మహిళలు ఆడిపాడారు. మరియపురం గ్రామ మాజీ సర్పంచ్ ,పారిశ్రామికవేత్త అల్లం బాలిరెడ్డి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.

## ఈడబ్ల్యూఎస్ కోటాతో ఎస్టీ బీసీలకు అన్యాయం

**సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు**

**గుగులోత్ సంతోష్ నాయక్**



భూపాలపల్లి టౌన్ అక్టోబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన డీఎస్సీ- 2024 నియామకాల్లో ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఖాళీలు మైదాన ప్రాంత గిరిజనేతురులతో భర్తీ చేయడం ద్వారా ఈడబ్ల్యూఎస్ కోట వల్ల గిరిజన ప్రాంతంలోని గిరిజన ఏజెన్సీ అభ్యర్థుల మార్కులు మెరిట్ లో వచ్చినా ఉద్యోగం రాకపోవడంతో తీరని నష్టం జరిగిందని సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్ నాయక్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని ఖాళీలు ఏజెన్సీ అభ్యర్థులతోనే భర్తీ చేయాలని జీవో ఎంఎస్ నెంబర్ 3 నీ పునరుద్ధరించాలని గిరిజనులకు కల్పించిన పది శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతాల్లో జీవో నెంబర్ ఎంఎస్ 24 ను పకడ్బందీగా అమలు చేసి న్యాయం జరిగేలా గిరిజన ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి ని తక్షణమే విడుదల చేయాలని ఈ సందర్భంగా అన్నారు, ఈడబ్ల్యూఎస్ నకిలీ ధ్రువీకరణ పత్రాలు సమర్పించి అగ్ర కుల్లాలో నిరుపేదలమని చెప్పి నిమ్న వర్గాలకు దక్కాల్సిన ఉద్యోగాల్లో మాకు తీరని అన్యాయం జరిగిందని ప్రభుత్వం ఈ అంశంపై తక్షణమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మార్కెట్ కమిటీలో నలుగురికి చోటు

రఘునాథపల్లి అక్టోబర్ 10 మేజర్ న్యూస్ సూర్య:-జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీకి బుధవారం నూతన పాలకవర్గాన్ని ప్రభుత్వం మార్కెట్ చైర్మన్ గా జనగామ షామీర్పేటకు చెందిన బనుకో శివరాజ్ యాదవ్ ను, వైస్ చైర్మన్ గా లింగాల గణపురం కొల్లూరి శివకుమార్ ను ప్రకటించగా రఘునాథపల్లి మండలం నుండి నలుగురికి డైరెక్టర్లుగా చోటు కల్పించింది. రఘునాథపల్లి కి చెందిన మహమ్మద్ బాష్మియా,ఖిలషాపురం గ్రామానికి చెందిన గాదే రమేష్,కోమల్ల గ్రామానికి చెందిన బంధ కుమారస్వామి, కుర్చపల్లి గ్రామానికి చెందిన తోటకూరి రమేష్ యాదవ్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.... స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో అతి పెద్ద మండలం అయినా రఘునాథపల్లికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేయగా పార్టీకి విధేయులుగా పని చేసిన వారికి న్యాయం జరిగిందని కార్యకర్తలు అంటున్నారు. దీనితో గురువారం అధికార కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్తేజం నెలకొంది.దసరా పండుగ తర్వాత నూతన కమిటీని ప్రమాణ స్వీకారం చేయనున్నారు..



# వెళ్లిరా..... బతుకమ్మ

కాటారం, అక్టోబర్ 10, మేజర్ సూర్య న్యూస్: ఉయ్యాలో... బంగారు బతుకమ్మ... ఉయ్యాలో అంటూ కాటారం మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి వీధిలో ఆడబిడ్డలందరూ అత్యంత సంతోషంగా బతుకమ్మ పండుగను గురువారం జరుపుకున్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పువ్వులనే దేవతగా కొలిచే అరుదైన ఈ పండుగను పేద, ధనిక తారతమ్యాలు లేకుండా అన్ని వయసుల వరు పాల్గొని రకరకాల పూలతో బతుకమ్మను పేర్చి సాంప్రదాయ పద్ధతిలో గౌరమ్మను పూజించారు. బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడి పాడారు. యువతులు, మహిళలు, చిన్నారులు దాండియా కోలాటాలు ఆడారు. గ్రామాలన్నీ పూలవనాన్ని తలపించాయి. మండలంలోని గ్రామాలలో బతుకమ్మ పండుగ ఏర్పాట్లను ఎంపీడీఓ అడ్డురి బాబు, ఎంపీ ఓ వీరస్వామి స్థానిక కార్యదర్శులతో పరిశీలించారు. బతుకమ్మ పండుగకు ఎక్కడ ఇబ్బందులు రాకుండా చూడాలని కార్యదర్శులకు గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు, తోటి ఉద్యోగస్తులకు ముందస్తు దసరా శుభాకాంక్షలు తెలిపారు.



# గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ



టేకుమట్ల అక్టోబర్ 20 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని ఏంపేడు గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ సిబ్బందితో పాటు దసరా కార్యక్రమాన్ని ముందుండి నడిపించే కుల పెద్దలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి, గ్రామ అభివృద్ధి కమిటీ తో కలిసి దుస్తులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రతి రోజూ గ్రామాలలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడే గ్రామపంచాయతీ సిబ్బంది సేవలు మరువలేనివని వారికి ఎంత సేవ చేసినా తక్కువేనని సతీష్ గౌడ్ అన్నారు. ప్రతి సంవత్సరం దసరా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయబద్ధంగా జరిపే గ్రామ పెద్దలు గ్రామం లో ఆచారాలను వారసత్వంగా అందించడం అభినందనీయం అన్నారు. తెలంగాణలోనే అతి పెద్ద పండుగ అయిన దసరా ఉత్సవాలను వారి కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని ఉద్దేశంతో వారికి చేయుతనందించాలని బట్టలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎంబడి స్వామి, గ్రామ అభివృద్ధి కమిటీ



అధ్యక్షుడు పోనగంటి రమేష్,గ్రామ శాఖ అధ్యక్షులు ఇసంపెల్లి పోశాలు, నాయకులు దేశిని మొగిలి,గాధర్ల విష్ణు,సట్ల సుధాకర్,మ్యడగోని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

### వేడుకల్లో పాల్గొన్న మహిళలు యువతులు చిన్నారులు

### భారీ వర్షం కురిసినా కొనసాగిన వేడుకలు

గణపురం అక్టోబర్ 10 మేజర్ న్యూస్ సూర్య: మండలంలో వివిధ గ్రామాల్లోసద్దుల బతుకమ్మ వేడుకలు గురువారం రాత్రి ఘనంగా జరుపుకున్నారు.






సాయంత్రం సమయంలో భారీ వర్షం కురిసినప్పటికీ కొంత ఆలస్యంగా మహిళలు బతుకమ్మ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. పకృతి సహకరించకున్నా వర్షం కురిసినప్పటికీ ఆడపడుచులు ఏడాది కి ఒకసారి వచ్చే సద్దుల బతుకమ్మ పండుగ సంబరంగా జరుపుకోవాలని ఉద్దేశ్యంతో ప్రతి గ్రామంలో తీరక పూలతో బతుకమ్మలు పేర్చుకొని రంగురంగుల చిరలతో ముస్తాబై బతుకమ్మలతో సందడి చేశారు. డిజేల పాటలకు నృత్యాలు చేస్తూ వేడుకల్లో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు.

# బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..బంగారు బతుకమ్మ ఉయ్యాలో...

## సద్దుల బతుకమ్మ సంబరాలు

వేలేరు అక్టోబర్ 10 సూర్య న్యూస్: మండలం కేంద్రం లోని అన్ని గ్రామల లో ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రాత్రులు ఆడపడుచుల అలంకరణ ఆటపాటలతో పవిత్రంగా పూజలు అందుకున్న బతుకమ్మ. సద్దుల బతుకమ్మ (గౌరమ్మ) సందడి చేస్తూ మళ్లీ వస్తాను మరువకండి, అంటూ గంగమ్మ ఓడి చేరుతుంది. తెలంగాణలో ఆడపడుచులు సంప్రదాయ చీరలు నగలు ధరించి ఎంతో సంబరంగా జరుపుకునే పండుగ. తెలుగులో బతుకమ్మ అంటే మాతృదేవత సజీవంగా వచ్చిందని అర్థం.రకరకాల పువ్వులతో ఔషధ విలువలతో. ఆలయ గోపురం ఆకారంలో ఏడు కేంద్రీకృత పొరలలో వివిధ ప్రత్యేకమైన కాలానుగుణ పువ్వులతో అలంకరిస్తారు. బతుకమ్మను ఏర్పాటు చేయడానికి సోదరులు తమ తల్లికి మరియు సోదరీమణుల కోసం ఉదయాన్నే నిద్ర లేచి వివిధ రకాలైన పువ్వుల కోసం చెట్టు పుట్టపుట్ట తిరుగుతూ కష్టాన్ని మరిచి సంతోషంగా గునుగు పువ్వుతో ఇల్లు చేరుతారు.

తెలంగాణలో ఏ ఊరు వాడ చూసిన ఆటపాటలతో కోలాహంగా కోలాటాలతో నిండి పూల ముత్తైదులుగా ఊరు దర్శనమిస్తాయి. బతుకమ్మ పండగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక. రంగు రంగు పూలతో అలంకరించిన బతుకమ్మను ఒక దగ్గరికి చేర్చి చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ బతుకమ్మ పాటలతో బతుకమ్మను కీర్తిస్తారు. ప్రేమ స్నేహం, ఆప్యాయత,



బంధుత్వంలు కలిపే బంగారు బతుకమ్మ (గౌరమ్మ) వెయ్యి ఏళ్లుగా తెలంగాణ ప్రజలు ఇంటి దేవతగా పూజిస్తారు. ఇంతటి చరిత్ర కలిగిన బతుకమ్మను మా కష్టాలను తీర్చవమ్మా అంటూ ఆటపాటలతో నిమజ్జనం చేశారు. గొప్ప పండుగను కనులారా చూచుటకు గ్రామ పెద్దలు మాజీ సర్పంచులు ఉపసర్పంచ్లు మాజీ జడ్పీటీసీ లు,ఎంపిటిసిలు వార్డు మెంబర్లు వివిధ కుల పెద్దలందరూ పాల్గొన్నారు.

# బతుకుల్లో సంబురం నింపే బతుకమ్మ, దసరా

**వ్యాపారులకు సిరులు కురిపిస్తున్న పువ్వులు**

**రంగుల వ్యాపారంకు బలే గిరాకీ**

**ఫుట్ పాత్ వ్యాపారాణికి మంచి ఆదరణ**

**ప్రస్తుతం వస్త్ర అలంకరన షాపులు బిజీ బిజీ**

**స్వర్ణ కారులు.. టైలర్లకు చేతి నిండా పని**

**జూవెల్లర్స్ షాపులోనూ ఆడపడుచుల సందడి**

**వస్త్ర వ్యాపారులు బిజీబిజీ అలంకరణ షాపులు కళకళ**



వెంకటాపురం నూగూరు అక్టోబర్ 10 సూర్య మేజర్ న్యూస్ : వెంకటాపురం మండలంలో ఆనందం నింపే సద్దుల బతుకమ్మ పండుగ.. బతుకమ్మ అంటే తొమ్మిది రోజుల ఉత్సవమే కాదు.. సబ్బండ వర్గాలకు ఉపాధినిచ్చే వేడుక ముఖ్యంగా పూలు సాగు చేసే రైతులు.. ఆ పూలు అమ్మే వ్యాపారులకు సిరులు కురిపించే పండుగ.. నెల రోజుల పాటు వస్త్ర అలంకరణ దుఖానాలకు భారీ గిరాకి నిచ్చే పండుగ.. ఇంకా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి చేతి నిండా పని కల్పించే సంబురం.. అందుకే ఈ పండుగ వచ్చిందంటే బడుగు, బలహీన వర్గాల్లోనే కాదు.. వాణిజ్య వర్గాల్లోనూ ఆనందం కనిపిస్తుంది. బతుకమ్మ అంటేనే తొమ్మిది రోజుల పాటు నిర్వహించే వేడుక.. పూలకు మాత్రం మంచి డిమాండ్ ఉంటుంది. ఈ పండుగ సీజన్లో పూల వ్యాపారంపై ఆధారపడి వందలాది మంది ఉపాధి పొందుతుంటారు. ఈ ఏడాది వందలాది ఎకరాల్లో బంతి, గుండు బంతి, చామంతి, పట్టకుచ్చు, లిల్లీ, గుణుగు తదితర పూల మొక్కల సాగు చేశారు. ప్రస్తుతం అవి విరివిగా పూస్తుండడంతో వాటిని మార్కెట్ కు తరలిస్తున్నారు. కొందరు గ్రామాల వద్దకు వచ్చే వారికి హోల్ సెల్ గా అమ్మితే.. మరి కొందరు నేరుగా మార్కెట్ లో ఉంచి కిలోల చొప్పున విక్రయిస్తున్నారు. ప్రస్తుతం మండలంలో ఎక్కడ చూసినా దారిపొడవునా పూల దుఖానాలే దర్శనం ఇస్తున్నాయి. అంతే కాకుండా ఇదే సమయంలో రంగుల వ్యాపారులు కూడా ఉపాధి పొందుతున్నారు. బతుకమ్మ తయారీలో వాడే కలర్లకు మంచి గిరాకీ ఉండడంతో షాపులు కిటకిట లాడుతున్నాయి.

**వస్త వ్యాపారులు బిజీబిజీ :**

బతుకమ్మ, దసరా పండుగల సందర్భాల్లో వస్త్ర వ్యాపారం జోరుగా సాగుతోంది. అయితే మొన్నటి వరకు బోసి పోయి కనిపించిన మార్కెట్ నెల రోజుల నుంచి జనంతో రద్దీగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా జిల్లాలో ఉన్న వస్త్ర వ్యాపారులు నెల రోజుల ముందు నుంచి క్షణం తీరికలేకుండా తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. కొత్త కొత్త డిజన్లతో తయారు చేసిన బట్టలను ప్రజలకు అందుబాటులో ఉంచారు. దీంతో అందరి చూపు కొత్త రకాలపై పడింది. దీంతో గ్రామాల్లోని ప్రజలు కొత్త రకం డిజైన్లను పండుగకు కొనుగోలు చేసేందుకు మక్కువ చూపుతున్నారు. అంతే కాకుండా నెల రోజుల్లో వస్త్ర వ్యాపారులు లాబాలతో పాటు, అనేక మందికి ఉపాధికల్పిస్తున్నారు.

**అలంకరణ షాపులు కళకళ**

బతుకమ్మ అంటే ఆడబిడ్డల పండుగ. ఈ పండుగకు మహిళలు కొత్త చీరలతో పాటు అలంకరణ సామాగ్రికి ప్రాధాన్యం ఇస్తారు. అందుకే పండుగ ముందు నెల రోజుల ముందు నుంచి లేడీస్ ఎంపోరియం. కంగన్ హాల్. ఇమిటేషన్ జువెల్లరి షాపులకు క్యూ కడుతున్నారు. చీరలకు మ్యాచ్ అయ్యే గాజులు, పిన్స్, లోలాకులు, జుంకాలు, రబ్బర్ బాండ్స్, ఇతర సామాగ్రిని కొనుగోలు చేస్తున్నారు. జువెల్లర్స్ లోనూ సందడి నెలకొంది.ఏ పండుగకు లేకున్నా బతుకమ్మ పండుగకు మాత్రం మహిళలు తప్పని సరిగా నగలు చేయించు కుంటారు. పిల్లలు పట్టీలు. పెద్దలు ఆభరణాలు చేయించుకుంటారు.దీంతో స్వర్ణ కారులకు చేతి నిండా పని దొరుకుతుంది. ముఖ్యంగా కొత్త నగలు చేయడం, పాత నగలకు మెరుగులు దిద్దడం వంటి పనుల్లో బిజీగా ఉంటున్నారు. టైలర్లకు బతుకమ్మ పండుగకు చేతి నిండా పని దొరుకుతోంది. లేడీస్ టైలరింగ్ షాపులు క్షణం తీరిక లేకుండా ఉంటున్నాయి. చీరలకు పీటో హాల్స్, డ్రస్ లు కుడుతూ టైలర్లు తమ వ్యాపారాలను కొన సాగిస్తున్నారు.

# వైభవంగా పూల పండగ వేడుకలు

**సద్దుల బతుకమ్మకు వర్షం ఆటంకి**

**ఆలస్యంగా ప్రారంభమైన వేడుకలు**

**ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు యువతులు**

**హోరెత్తిన సద్దుల బతుకమ్మ ఆటపాటలు**

చిట్యాల, అక్టోబర్ 10 మేజర్ న్యూస్: మండలంలోని పలు గ్రామాలలో గురువారం సాయంత్రం సద్దుల బతుకమ్మ వేడుకలు ఆలస్యంగా ప్రారంభమై నాయి. గురువారం మధ్యాహ్నం నుంచి వర్షం కురువడంతో బతుకమ్మ వేడు కలకు ఆటంకం కలిగించాయి. సాయంత్రానికి వరుణ దేవుడు కరుణించడంతో మహిళలు బతుకమ్మలతో బయలుదేరారు. ఉదయం నుంచి మహిళలు ఇంట్లో తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మకు పూజలు చేశారు. వర్షం వల్ల డప్పు చప్పులు డీజేలు లేకుండానే బతుకమ్మలతో మహిళలు యువతులు చిన్నారులు ఉత్సాహంగా వెళ్లి ఆటపాటలాడుతూ హుషారుగా ఓరెత్తించారు. బతుకమ్మలను ఒకే చోట పేర్చి తెలంగా ణ సాంస్కృతి సాంప్రదాయాల





పద్ధతిలో పాటలు పాడుతూ పూల పండుగను ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మలను గౌరమ్మలను కీర్తిస్తూ పోయి రావమ్మ బతుకమ్మ... అంటూ సమీపంలోని చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలు ఒకరికొకరు ఆప్యాయంగా పలకరిస్తూ సత్తు పిండి పదార్థాలు, వాయినాలు ఇచ్చి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు గురువారం ఘనంగా ముగిసాయి.



# అంబరానంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు



తాడ్వాయి అక్టోబర్ 10 మేజర్ న్యూస్ సూర్య : సద్దుల బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి,మండలంలోని 18 గ్రామపంచాయతీ గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు సంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహించారు.రకరకాల పువ్వుల తో ఎంతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను పేర్చుకొని తొమ్మిది రోజులు ఆడుకుని తొమ్మిదవ రోజు గంగమ్మ ఒడికి చేరవేశారు. రకరకాల పువ్వులతో ఎంతో భక్తి శ్రద్ధతో బతుకమ్మను పెంచుకొని మధ్యలో గౌరమ్మను పెట్టుకొని పిల్లా పాపలతో తరలివచ్చారు.గురువారం మండలంలో లోని గ్రామాలలో చెరువ చేశారు. మహిళలు భారీ సంఖ్యలో తరలివచ్చి బతుకమ్మల చుట్టూ ఆటపాటలతో నృత్యాలను చేస్తూ సంబరాల ను నిర్వహించుకున్నారు. గ్రామాలలో పెద్ద ఎత్తున బతుకమ్మ సంబరాలు ఏర్పాటు చేసి బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణను వేగవంతం చేయాలి

## మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్



తొర్రూరు అక్టోబర్10 మేజర్ న్యూస్( సూర్య)తొర్రూరు మున్సీ పాలిటి పరిధి లో ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికి మున్సిపాలిటీలో పదివేల ముడు వందల మంది ఎల్ ఆర్ ఎస్ కు అప్లై చేసుకున్నారని తెలిపారు. ఇప్పటికి 3,137 అప్లికేషన్స్ ప్రాసెస్ లో ఉన్నాయని మిగతా ఎల్ ఆర్ ఎస్ కు అప్లై చేసుకున్న వాళ్లంతా మీరు అప్లై చేసిన డాక్యుమెంట్స్ తో సహా టౌన్ ప్లానింగ్ అధికారి రమేష్ సెల్ నెంబర్ 70327 96623. టిపిఎస్ అసిస్టెంట్ వెంకన్న సెల్ నెంబర్ 9985795906 ఆఫీస్ పనివేళలో సంప్రదించి మీ యొక్క ఎల్ఆర్ఎస్ ను అప్రూవ్ చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ లేఔట్లను ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం తాజాగా నియమ నిబంధనలు జారీ చేసిందని ఈ మేరకు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారని అయితే 2020 ఆగస్టు 26వ తేదీ కంటే ముందు రిజిస్టర్ చేసుకున్న లేఔట్లకు మాత్రమే ఎల్ ఆర్ ఎస్ వర్తిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జిఎస్ఆర్ కు వినతి పత్రం అందజేసిన విశ్వబ్రాహ్మణులు




శాయంపేట, అక్టోబర్ 10,(సూర్య న్యూస్ ) : మండలంలోని విశ్వబ్రాహ్మణులు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వినతిపత్రంలో అంశాలను విలేకర్ల సమావేశంలో తెలిపారు. మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహం ప్రతిష్టాపన కొరకు గుడి నిర్మాణానికి 5 గుంటల స్థలము కేటాయించాలని కోరారు.అదేవిధంగా విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకోవాలని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఇల్లు లేని నిరుపేద విశ్వబ్రాహ్మణులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని అన్నారు ఈ . కార్యక్రమంలో మండల అధ్యక్షులు సలేంద్ర రవీంద్ర చారి, ప్రధాన కార్యదర్శి వినుకొండ సురేంద్ర చారి, జిల్లా ఉపాధ్యక్షులు వినుకొండ శంకరాచారి, మండల ఉపాధ్యక్షులు వినుకొండ రాంగోపాల్, గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పునూతల ప్రసాద్, బుల్లోజు ఓంకార్, అబ్బోజులింగమూర్తి, సత్యం, చంద్రమూర్తి, రవీంద్ర చారి, చంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లో బతుకమ్మ పండుగ సంబరాలు





మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 10, మేజర్ న్యూస్(సూర్య):కలెక్టర్ కార్యాలయంలో బతుకమ్మ పండుగ లో అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని డిపార్ట్మెంట్ ల లోని సోదర సోదరి మనులను ఒక్క దగ్గరికి చేర్చి బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగినది అలాగే సంవత్సరానికి ఒక్కసారి నిర్వహించే ఈ బతుకమ్మ సంబరంలో అడిషనల్ కలెక్టర్ గారు లెనిన్ వత్సల్ మరియు అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ ఈ సందర్భంలో యొక్క పూర్తి సహాయ సహకారాలు అందించారు అదేవిధంగా జిల్లా అధికారులు ఆడబిడ్డలు అందరు కూడా సమిష్టి కృషితో ఈ యొక్క బతుకమ్మ సంబరాలను ఘనంగా ఆటపాటలతో చక్కటి ప్రదర్శనతో బతుకమ్మలను పేర్చి మరి నృత్యాలతో ఆనందంగా ఆహ్లాదకరంగా నిర్వహించడం జరిగింది. ప్రతి ఉద్యోగిని సంతోషంగా ఈ సంబరాలను జరుపుకున్నారు అలాగే కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ బాగా పేర్చిన బతుకమ్మలకు ఒకటి రెండు మూడు స్థానాలకు బహుమతులు అందజేయడం జరిగింది అలాగే కన్సోలేషన్ బహుమతులు కూడా ఇవ్వడం జరిగినది మొదటి బహుమతిగా డిఆర్డిఏ రెండో బహుమతిగా మెడికల్ మూడో బహుమతిగా ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ అలాగే మిగతా బతుకమ్మలకు కన్సోలేషన్ ప్రైసెస్ షీల్డ్స్ ఇచ్చి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు అలాగే ఉద్యోగులు ఉద్యోగ సోదరీ సోదరీమణులు అందరూ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది..

# మార్కెట్ కమిటీ నూతన వైస్ చైర్మన్ కి ఘన సన్మానం

**- నా నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు.**

**-ఏజెన్సీ రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను**

**- రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను**

**-మార్కెట్ కమిటీ చైర్మన్ బిజ్జా వెంకటేశ్వర్లు**



బయ్యారం అక్టోబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య):ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆశీస్సులతో బయ్యారం మండలం మెట్ల తిమ్మాపురం గ్రామానికి చెందిన బిజ్జా వెంకటేశ్వర్లు నూతనంగా ఇల్లందు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైయారు. ఈ సందర్భంగా బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వైస్ చైర్మన్ బిజ్జా వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు. అనంతరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ తన నియామకానికి సంహరించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు, బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ కి, మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఏజెన్సీ ప్రాంత రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం బయ్యారం సొసైటీ డైరెక్టర్లు, వేల్పుల శ్రీనివాస్, తిరుమల ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్య ప్రవీణ్ నాయక్, ముల్కూరు వీరారెడ్డి, నాయని శ్రీనివాస్ రెడ్డి, బరిగెల ఉపేందర్,వీరబోయిన సంపత్, సూరం సుధాకర్ రెడ్డి, వెంకటపతి, పగడాల శ్రీను, బాబా, చెరుకుపల్లి నరసయ్య,గట్టు శ్రీనివాస్, ధారా రఘుపతి, ఊళ్లోజు సైదులు, తదితరులు పాల్గొన్నారు

# 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి



**-కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి**

**-సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డిమాండ్**

బయ్యారం అక్టోబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య): బయ్యారం మండలంలో బుధవారం జరిగిన జనరల్ బాడీ లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు బయ్యారం మండల కార్యదర్శి యాకన్న యొక్క కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తాము అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలను అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించి రాహుల్ గాంధీ మల్లికార్జున గార్గె ఆధ్వర్యంలో విడుదల చేశారు.అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే హామీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతున్నప్పటికీ ఉచిత బస్సు మినహా ఏ పథకాన్ని ఇప్పటివరకు అమలు చేయనటువంటి పరిస్థితి ఉంది. ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్లను ఇళ్ల స్థలాలు లేని వారికి ఇళ్ల స్థలాలు రైతులకు రుణమాఫీ అదేవిధంగా రైతు భరోసా కౌలు రైతులకు సంవత్సరానికి 15 వేల రూపాయలు నిరుద్యోగ భృతి మహిళలకు 2500 ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12 వేల రూపాయలు గృహలక్ష్మి పథకం కింద అనేక హామీలు ప్రభుత్వం ప్రకటించింది కానీ రైతుబంధును అరకోర అమలు చేసి ఇంకా లక్షలాది మంది రైతులకు రైతుబంధు అమలు చేయకుండా కాలయాపన చేస్తూఉందిఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన జిల్లాలో తీవ్ర పంట నష్టం జరిగింది నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని ఇటీవల కాలంలో మహబూబాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి హామీ ఇచ్చి నెల రోజులు దాటినప్పటికీ ఇప్పటికీ రైతులకు నష్టపరిహారం అందనటు వంటి పరిస్థితి ఉంది .అలాగే తెగిపోయిన రోడ్లు కుంటలు చెరువులు మరామతులు సంపూర్ణంగా చేపట్టాలని, సీతారామ ప్రాజెక్టు నీటిని బయ్యారం చెరువుకు మళ్ళించాలని తదితర డిమాండ్లతో ఈనెల 15వ తారీఖున మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే ప్రదర్శనను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఆవిరి నారాయణ వెంకట నర్సు సంటి వెంకటయ్య రాము వీరన్న బిక్షం వస్య లక్ష్మ తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్ర కౌన్సిల్ కు ఏకగ్రీవంగా ఎన్నికైన నలుగురు ఉపాధ్యాయులు - శుభాకాంక్షలు తెలిపిన పి ఆర్ టి యు సంఘం నాయకులు




దంతాలపల్లి అక్టోబర్10 (సూర్య మేజర్ న్యూస్) దంతాలపల్లి మండలంలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న నలుగురు ఉపాధ్యాయులు పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ కు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు వారిలో అసోసియేట్ అధ్యక్షులు వేణుమాధవ్ రెడ్డి ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి , అధ్యక్షులు చీకటి వెంకన్న ,రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి వీరికి దంతాలపల్లి పి ఆర్ టి యు టి ఎస్ మండల శాఖ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులురాగిరి చంద్రశేఖర్, గో డిశాల రఘు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు





శాయంపేట, అక్టోబర్ 10,(సూర్య న్యూస్ ) :మండల పరిధిలోని 24 గ్రామాలలో గురువారం సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించుకున్నారు. శాయంపేటలోని తాళ్లకుంట చెరువు శిఖంలో ఏర్పాటు చేసిన మైదానంలో మహిళలు కోలాటాలతో ఆటలు ఆడి బతుకమ్మ పాటలు పాడారు. గ్రామపంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ డిజె సౌండ్స్, హైమస్ లైట్లు ఏర్పాటు చేశారు. శాయంపేట సర్కిల్ సీఐ పి. రంజిత్ రావు, ఎస్సై ప్రమోద్ కుమార్ పటిష్ట భద్రతహొచర్యలు చేపట్టారు. మహిళలు చెరువులోకి దిగకుండా మల్టీ పర్పస్ సిబ్బంది అందుబాటులో ఉన్నారు.

# బతుకమ్మ ఎత్తుకున్న మాజీ ఎంపిటిసి మహమ్మద్ రహీం



పెద్ద వంగర అక్టోబర్10 సూర్య మేజర్ న్యూస్పెద్ద వంగర మండలం చిట్యాల గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు  పూలనే దేవతల రూపంలో కొలిచే అందమైన పండుగ బతుకమ్మ. సద్దుల బతుకమ్మ తెలంగాణ సంస్కృతికి చిహ్నం. తెలంగాణ ఆడపడుచులు బతుకమ్మను అంగరంగ వైభవంగా నిర్వహించుకుంటారు. బతుకమ్మ పండగలో చివర రోజు సద్దుల బతుకమ్మ. ఈరోజు ఊరు వాడా సంబరాల్లో తేలిపోతుంది. సద్దుల బతుకమ్మను పెద్ద బతుకమ్మ అని కూడా పిలుస్తారు.

పులగం, చిత్రాన్నం, నువ్వుల సద్ది, కొబ్బరి సద్ది, పెరుగన్నం, పులిహోర ఇలా అనేక రకాలైన సద్దులను చేసి బతుకమ్మకు సమర్పిస్తారు. అందుకే ఈ



పండుగను సద్దుల బతుకమ్మ అని కూడా పిలుస్తారు. బతుకమ్మను పేర్చాక చెరువు కట్టకు ఊరంతా ఊరేగింపుగా వెళతారు. 'తంగేడు పువ్వుల చందమామ... బతుకమ్మ పోతుంది చందమామ' అంటూ బతుకమ్మకు ఘనంగా వీడ్కోలు పలుకుతారు.

# ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10,మేజర్ న్యూస్(సూర్య):**ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు, జిల్లా కలెక్టర్, గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో (డిఐపిసి) జిల్లా స్థాయి ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ, సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ టీ – ప్రైడ్ స్కీమ్ ద్వారా జిల్లాలోనీ షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టీ) 25 మందికి రూపాయలు–67, 81,379, లక్షలు,షెడ్యూల్ క్యాస్ట్ (ఎస్సి) 02, మందికి రూపాయలు –5,73, 165, లక్షలు, మొత్తం 73,లక్షల 54వేల 544/- రూపాయల నిధుల కేటాయింపు కోసం కమిటీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం (27) మంది ఎస్సి,ఎస్టీ, లబ్ధిదారులకు సబ్సిడీ ఋణాల ప్రతిపాదనలు పంపమన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు పిఎం విశ్వకర్మ, టీ ప్రైడ్, తదితర సౌకర్యాల ద్వారా జిల్లాలోని యువతీ,యువకులు వ్యాపార రంగాల్లో ప్రవేశించి ఉపాధి అవకాశాలను పొందాలని సూచించారు.పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్, పౌల్ట్రీ ఫామ్, రైస్ మిల్లు, జేసిబి, లారీలు, చిల్లి వ్యాపారం తదితర వాణిజ్య వ్యాపారాలు ఉన్నాయని, ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు.యువతి,యువకులు, ప్రజలకు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలపై పూర్తి అవగాహన కల్పించాలని



సంబధిత అధికారులకు సూచించారు.భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న గ్రామాల్లో ప్రజలకు తమ పరిధిలో ఉన్న ప్రభుత్వ పథకాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం ఏ.సత్యనారాయణ,ఎన్పీడీసీఎల్ ఎస్ఈ నరేష్, ఎస్టీ, ఎస్సి,సంక్షేమశాఖల అధికారులు, ఆర్టీవో సాయి చరణ్, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నాగారం గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబరాలు



పరకాల రూరల్ అక్టోబర్ 10 మేజర్ న్యూస్: తెలుగింటి ఆడపడుచులకు ఏడాదికి ఒకసారి వచ్చే అరుదైన పండుగ సద్దుల బతుకమ్మ పండుగ



గురువారం సద్దుల బతుకమ్మ పర్వదినం పురస్కరించుకొని పరకాల మండలం నాగారం గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఆడపడుచులు ఇళ్లల్లో  రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చుకొని ఆడపడుచులు ముస్తాబై గ్రామంలోని అందరూ బతుకమ్మలతో ఒక  చోటకు వచ్చి ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ కోలాటాలతో ధ్యాన్సులతో ఆటపాటలతో నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు ఒకవైపు వర్షం వస్తున్న వర్షాన్ని లెక్కచేయకుండా ఆడపడుచులు సద్దుల బతుకమ్మ వేడుకలలో పాల్గొన్నారు.

## బతుకమ్మ విగ్రహాన్ని ఆవిష్కరణ చేసిన కూసుమంజలి. తల్లి జ్ఞాపకార్థంగా బతుకమ్మ విగ్రహం ఏర్పాటు చేసిన కర్ర జనార్దన్ రెడ్డి



కొత్తగూడ అక్టోబర్ 10 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండలంలోని కోనాపురం గ్రామంలో బతుకమ్మ విగ్రహాన్ని కర్ర భాగ్యమ్మ (కర్ర జనార్దన్ రెడ్డి తల్లి) జ్ఞాపకార్థంగా వారి కుమారుడు-కోడలు కర్ర జనార్దన్ రెడ్డి- సంధ్య గురువారం రోజున మంత్రి సీతక్క ఆదేశానుశారంగా వారి కోడలు కుంజ కూసుమంజలి విగ్రహాన్ని ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో చల్ల నారాయణ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, బొల్లెం ఐలయ్య, మాజీ సర్పంచ్ కుంజ బిక్షపతి, సుభాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, బొల్లెం ఉపేందర్, ముదిక సంతోష్, సంజీవ రెడ్డి, మహారాజ్ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## మొగుళ్ల పల్లి లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



మొగుళ్ల పల్లి అక్టోబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య ) మొగుళ్ల పల్లి మండలంలోని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రస్తుత పాలన అధికారులు ఏర్పాట్లు చేశారు. మహిళలందరూ పాల్గొని ఆనంద ఉత్సవాల మధ్య బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు బందోబస్తు చేపట్టారు. రంగురంగుల బతుకమ్మలతో మహిళలు పేర్చిన బతుకమ్మలు అందర్నీ అలరించాయి. కొన్ని గ్రామాల్లో ఆకర్షణమైన బతుకమ్మలకు బహుమతులు కూడా ప్రధానం చేశారు.

## డోర్నకల్ మండలం సద్దుల బతుకమ్మ సంబరాలు



# కేసముద్రంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



కేసముద్రం,అక్టోబర్ 10, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం స్టేషన్ తో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో గురువారం సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా,కన్నుల పండువగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తంగేడు, గునుగు,బంతి, చేమంతి తో పాటు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి , పసుపుతో తయారుచేసిన గౌరమ్మను బతుకమ్మ శిరస్సున పెట్టి తమ తమ గృహాలలో దేవతల సన్నిధిలో పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం ఆడపడుచులు అందరూ నూతన దుస్తులు, ఆభరణాలు ధరించి బతుకమ్మలను చేబూని, భారీ సంఖ్యలో బయలుదేరి కేసముద్రం స్టేషన్ శివారులోని పెద్దాయి చెరువు వద్దకు వెళ్లి బతుకమ్మలను ఓచోట పెట్టి ఐదు రకాల నైవేద్యాలు సమర్పించి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో...బంగారు బతుకమ్మ ఉయ్యాలో..., చిత్తూ చిత్తూల బొమ్మ... శివుని ముద్దుల గుమ్మా.. బంగారు బొమ్మ దొరికినమ్మో ఈ వాడలోన...అంటూ బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడి కోలాటం వేయగా తెలంగాణ సంస్కృతికి, సంప్రదాయానికి ప్రతీక గా నిలిచింది.అనంతరం ఆడపడుచులు బతుకమ్మలను నీటిలో జారవిడిచి,మళ్లీ రావమ్మా బతుకమ్మ అంటూ వీడ్కోలు పలికారు.కాగా బతుకమ్మ వేడుకల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ ఐ మురళీధర్ రాజ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కేసముద్రం స్టేషన్ మేజర్ గ్రామపంచాయతీ తాజా





మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు మహిళా మణులు, చిన్నారులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# పోయి రా బతుకమ్మ పోయి రావమ్మా



## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

దంతాలపల్లి అక్టోబర్ 10 (సూర్య న్యూస్): దంతాలపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో



బతుకమ్మ గాట్ ల వద్దకు తీసుకువెళ్లి డీజే పాటలతో డ్యాన్సులు,కోలాటాలు వేసి చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసి, వాయినాలను పంచుకొని చల్లంగా చూడు బతుకమ్మ తల్లి అంటూ ఇంటికి తిరిగి వచ్చారు.కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కేసముద్రంలో... పెద్దాయి చెరువు వద్ద నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న నాగన బోయిన సునితావెంకటేశ్వర్లు, నూకల సింధు యాదవ్, నాగన బోయిన సృష్టి యాదవ్, నూకల వర్ణిక యాదవ్..



కేసముద్రంలో.. కేసముద్రం స్టేషన్ లోని పెద్దాయి చెరువు వద్ద నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలలో విధులు నిర్వహిస్తున్న కేసముద్రం ఏఎస్ఐ కృష్ణమూర్తి, కానిస్టేబుల్ రాజు..

# అయ్యగారి పల్లిలో బతుకమ్మ తల్లి విగ్రహ ఆవిష్కరణ



ఇనుగుర్తి, అక్టోబర్ 10, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని అయ్యగారి పల్లి గ్రామంలో మామిడి కుటుంబ సభ్యులు అందరూ కలిసి చెరువు ప్రాంగణం వద్ద ఏర్పాటుచేసిన బతుకమ్మ తల్లి విగ్రహాన్ని గురువారం సద్దుల బతుకమ్మ సందర్భంగా మామిడి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మామిడి అశోక్, మాజీ ఎంపీటీసీ మామిడి జనార్ధన్, బోర్ర శ్రీను, మామిడి కిరణ్, మార్క సూరయ్య, తోట వీరన్న, కూటికంటి మధు, గాజుల నగేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ విజేతలకు బహుమతులు పంపిణీ

### -మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి

### -ఎస్ ఐ మురళీధర్ రాజ్



కేసముద్రం, అక్టోబర్ 9, మేజర్ న్యూస్ (సూర్య): కల్వల గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో ఉత్తమ బతుకమ్మ విజేతలకు మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్ లు బహుమతులు అందజేశారు. సిపిఎం కల్వల గ్రామ శాఖ కార్యదర్శి తాడబోయిన లింగమ్మ అధ్యక్షతన నిర్వహించిన బతుకమ్మ దసరా ఉత్సవాలలో భాగంగా ఎంగిలిపూల బతుకమ్మ, సద్దుల బతుకమ్మ రోజు విజేతలకు బహుమతి ప్రధానోత్సవానికి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి మాట్లాడుతూ.. మంచి వాతావరణంలో గ్రామంలో ఆడపడుచులను ప్రోత్సహించే కార్యక్రమం నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. మండలంలో కల్వల గ్రామం ఆదర్శ గ్రామంగా పేరు ఉందని దానిని కాపాడుకోవడానికి గ్రామాభివృద్ధికి అందరం కలిసి కట్టుగా పని చేయాలన్నారు. ఎస్ఐ మురళీధర్ రాజ్ మాట్లాడుతూ.. గ్రామంలో మంచి వాతావరణం నెలకొందని గ్రామంలో అందరూ ఒకచోట చేరి సంతోషంగా నిర్వహించుకునే పండుగ బతుకమ్మ పండుగ మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్, బిఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు లింగాల పిచ్చయ్య, సిపిఎం నాయకులు సుంకరి వెంకన్న, పోతరబోయిన ఉప్పలయ్య, కొడకండ్ల సత్తి రెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు కొంతం శ్రీనివాస్, గంట రామ్మోహన్ రెడ్డి, నాయకులు గంట బాలకృష్ణ రెడ్డి, పెదగాని రవి, ఓరుగంటి శ్రీనివాస్, గొట్టం యాకాంతం తదితరులు పాల్గొనగా, పెరుమాండ్ల ఎల్లా గౌడ్, మాందాటి వెంకట్ రెడ్డి, కూన శ్రీను లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

# బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో







### -గూడూరులో ఘనంగా బతుకమ్మ సంబరాలు

గూడూరు అక్టోబర్ 10 మేజర్ న్యూస్. (సూర్య ): మండలంలోని 41 గ్రామపంచాయతీ లలో గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో బతుకమ్మ ప్రాంగణ స్థలాలలో విద్యుత్ కాంతులతో విరజెల్లే విధంగా అలంకరించారు ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై 9 రాత్రులు ఆడపడుచుల అలంకరణ ఆటపాటలతో పవిత్రంగా పూజలు అందుకున్న బతుకమ్మ సద్దుల బతుకమ్మ( గౌరమ్మ) సందడి చేస్తూ మళ్ళీ వస్తాను మరువకండి అంటూ గంగమ్మ ఒడి చేరుకుంది మండలంలోని ఆడపడుచులు సాంప్రదాయ చీరలు నగలు ధరించి ఎంతో సంబరంగా రకరకాల పూలతో ఔషధ విలువలతో ఆలయ గోపురం ఆకారంతో ఏడు కేంద్రీకృత పొరలతో వివిధ ప్రత్యేక కాలానుగుణ పూలతో అలంకరించి ఆడపడుచులు సంప్రదాయ పాటలు పాడుతూ నృత్యాలు నిర్వహించి సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు బతుకమ్మ ప్రాంగణ స్థలాలను విద్యుత్తు కాంతులతో బతుకమ్మ ప్రాంగణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ బాబురావు ఎస్ఐ గిరిధర్ రావు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం శ్రీపాల్ రెడ్డి చంటి స్వామి పాల్గొన్నారు.

# అడపడుచుల తో రంగలీల మైదనం సింగారించుకుంది





### తీరోక్క పూల తో వేలాది గా తరలివచ్చిన అడపడుచులు

### ఆహ్లాదకరంగా మారిన రంగలీల మైదనం

వరంగల్ ప్రతినిధి అక్టోబర్10 మేజర్ న్యూస్(సూర్య)సద్దుల బతుకమ్మ పండుగ చివరి రోజు కావడం తో తరలివచ్చిన అడపడుచుల తో రంగలీల మైదనం సిగ్గు తో సింగారించుకుంది. తీరోక్క పూల తో వేలాది గా తరలివచ్చిన అడపడుచుల ను చూసి రంగలీల మైదనం కొంగు పరిసి తన ఒడి లో చేర్చుకున్న తీరు ఒక్కసారి గా రంగలీల మైదనం చూపరులకు ఆహ్లాదకరంగా మారింది. వరంగల్ కరీమాబాద్ ఉర్స్ గ్రామాల చుట్టు ఉన్న వేలాది మంది ఆడపడుచులు రంగలీల మైదనం కు చేరివచ్చి ఆటపాటల తో బతుకమ్మ ను కొలవడం తో సంతోషకరమైన వాతావరణం నెలకొంది. అనంతరం మళ్లి తిరిగి రా బతుకమ్మ అంటు గంగమ్మ ఒడి లో బతుకమ్మ ను చేర్చారు. ఈ సందర్బంగా బతుకమ్మ,దసరా ఉత్సవ కమిటీ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. సంవత్సరానికి ఒక్కసారి వచ్చే బతుకమ్మ ఉత్సవాలు ఇలా జరుపుకోవడం ఆ బతుకమ్మ తల్లి గంగమ్మ దయ అని అన్నారు. ఎన్నడు జరగని విదంగా ప్రతి సంవత్సరం కంటే ఈ సంవత్సరం గొప్పగా బతుకమ్మ వేడుకలు జరిగాయి అని దసరా కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సద్ధుల బతుకమ్మ వేడుకలకు సహకరించిన ప్రతి ఒక్కరికి బతుకమ్మ,దసరా ఉత్సవ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# బతుకమ్మ సంబరాల్లో సతీ సమేతంగా పాల్గొన్న కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి







హనుమకొండ, అక్టోబర్ 10 ,మేజర్ న్యూస్, సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గురువారం ఆత్మకూరు గ్రామ ఉత్సవాలలో సతీమణి అవంతి రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని ఆడారు. మహిళల్లో పండుగ ఉత్సాహాన్ని నింపుతూ వారితో మమేకమై బతుకమ్మ ఆడటంతో అందరిలోనూ ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆడ బిడ్డలకు సద్దుల బతుకమ్మ, దసరా %-% విజయదశమి శు భాకాంక్షలు తెలిపారు.

# నేడే సద్దుల బతుకమ్మ.. వైభవంగా గంగమ్మ చెంతకు గౌరమ్మ!!









వెంకటాపురం నూగూరు అక్టోబర్ 10 సూర్య మేజర్ న్యూస్ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మ గా నిలిచే బతకమ్మ పండుగలో చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ వెంకటాపురం మండలంవ్యాప్తంగా బతుకమ్మ ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరుగుతున్నాయి. ఈ మేరకు అధికార యంత్రాంగం సద్దుల బతుకమ్మ నిర్వహణకు ఏర్పాట్లు చేసింది వెంకటాపురం మండలంలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని తాకనున్నాయి.

వాడవాడలా పూలపండుగ సంబరాలు జరుగుతున్నాయి. తంగేడు, గునుగు, కట్ల, బంతి, చామంతి, సీతజడలు వంటి పూలతో రోడ్లు పూలవనంలా మారాయి. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలైన సంబరాలు నేడు సద్దుల బతుకమ్మతో ముగియనున్నాయి. ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా పువ్వులను పూజించే పండుగ బతుకమ్మ పండుగ. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ తెలంగాణ ఆడపిల్లలందరూ అత్యంత సంతోషంగా జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ప్రాంతానికే సొంతమైన పండుగ . బతుకమ్మ పండుగలో భాగంగా చివరి రోజైన సద్దుల బతుకమ్మతో పండుగ ముగియనుంది. 9వ రోజు సద్దుల బతుకమ్మను నిర్వహించే మహిళలు 9 దొంతరలుగా బతుకమ్మను పేర్చి, అంతా ఒకచోట చేరి ఆడి పాడి బతుకమ్మలను గంగమ్మ లో నిమజ్జనం చేస్తారు. కులాలకు అతీతంగా, పేద ధనిక తారతమ్యం లేకుండా, చిన్న పెద్ద అందరూ కలిసి ఘనంగా జరుపుకునే పండుగ ఈ బతుకమ్మ పండుగ. సద్దుల బతుకమ్మ నాడు తంగేడు, గునుగు, కట్ల, చేమంతి, బంతి, మల్లె, మొల్ల, మొగిలి, సంపెంగ, కలువ, తామర వంటి పూలతో బంగారు బతుకమ్మను పేర్చి సాంప్రదాయబద్దంగా గౌరమ్మను పూజిస్తారు. రాగిపళ్ళెంలో తంగేడు ఆకులు అమర్చి వాటిపై తంగేడు పూల కట్టలు పేర్చి, మధ్య మధ్యలో ఇతర పూలను వినియోగిస్తూ చాలా అందంగా బతుకమ్మను పేరుస్తారు. దానిపై పసుపుతో గౌరమ్మను తయారు చేసి పెడతారు. ఇలా తయారు చేసిన బతుకమ్మను పూజించి, సాయంత్ర సమయంలో ఆడబిడ్డలు అందరూ పట్టు చీరలు ధరించి అందంగా ముస్తాబై ఒక చోటకు చేరుతారు. బతుకమ్మలను మధ్యలో పెట్టి ఆడి పాడి బతుకమ్మను చివరకు గంగమ్మ చెంతకు చేరుస్తారు. ఆపై గౌరమ్మకు నైవేద్యంగా పెట్టిన ప్రసాదాన్ని మహిళలు అందరూ పంచుకుంటారు. దీంతో బతుకమ్మ సంబరాలు ముగుస్తాయి.



కేసముద్రంలో.. భారీ బతుకమ్మతో పెద్దాయి చెరువు వద్ద నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న ఓలం సమత, సంజన



కేసముద్రంలో... పెద్దాయి చెరువు వద్ద నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న వెలిశాల కీర్తన

# ఆనందోత్సాహాలతో సద్దుల బతుకమ్మ





**-మండల ప్రజలకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ**

**-వేములపల్లి ప్రకాష్ రావు**

ఖానాపురం అక్టోబర్ 10,సూర్య మేజర్ న్యూస్ తెలంగాణ పూల పండుగ బతుకమ్మ వేడుకల ముగింపు రోజు "సద్దుల బతుకమ్మ"ను పురస్కరించుకొని ఖానాపురం మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలుతెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు %ట% ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లిప్రకాష్ రావు తెలంగాణ ప్రజల జీవన విధానం లోనుంచి పుట్టిన ప్రకృతి పండుగే బతుకమ్మ పండుగ దేవీదేవతలను అర్చించే పువ్వులే బతుకమ్మగా పూజలందుకోవడం తెలంగాణ ప్రజలకు ప్రకృతి పట్ల ఉన్న ఆరాధనను, కృతజ్ఞతా భావనను తెలియజేస్తుందని అన్నారు. సబ్బండ వర్గాలు సమిష్టిగా జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైనదని తెలిపారు. పచ్చదనం, పాడి పంటలు, పశుసంపద, ప్రకృతి వనరుల సమృద్ధితో తెలంగాణ రాష్ట్రం నిండైన బతుకమ్మను తలపిస్తున్నదని అన్నారు బతుకమ్మల నిమజ్జన సమయంలో స్వీయ జాగ్రత్తలతో పాటిస్తూ ఆనందోత్సాహాలతో సద్దుల బతుకమ్మ పండుగను జరుపుకోవాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు%ట%మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు తెలిపారు.

# ఉత్తమ బతుకమ్మలకు అవార్డులు



గీసుగొండ అక్టోబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య) మండల కేంద్రంలో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు.మహిళలు తెచ్చిన బతుకమ్మల్లో ఉత్తమ బతుకమ్మలకు బహుమతులను ప్రదానం చేశారు.మొదటి, ద్వితీయ,తృతీయ బహుమతులతో పాటు10 కన్సోలేషన్ బహుమతులను అందజేశారు.ఏనుగుల సాంబ రెడ్డి నిర్మల దంపతుల సహకారంతో విజేతలకు అవార్డులను అందజేసినట్లు కాంగ్రెస్ పార్టీ పరకాల అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి తెలిపారు.మహిళల్లో పోటీతత్వం పెంపొందించడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కోల కుమారస్వామి, దౌడు బాబు,గ్రామ పార్టీ అధ్యక్షుడు దౌడు ప్రవీణ్, దౌడు భరత్,సంజీవ రెడ్డి,పోగాకు బిక్షపతి,జావిద్,తాటికొండ నరేందర్,సునీల్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ యువ నేత సందీప్ రెడ్డి జన్మదిన వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే



శాయంపేట, అక్టోబర్ 10, (సూర్య న్యూస్ ) : మండలంలోని ప్రగతిసింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నేత మూలగండ్ల సందీప్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భూపాల్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. తన సమక్షంలో సందీప్ రెడ్డి కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. తనకి ఎమ్మెల్యే కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోనపల్లి రఘుపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మారేపల్లి బుజ్జన్న మాజీ సర్పంచ్ చిట్టి రెడ్డి రాజిరెడ్డి, సీనియర్ నాయకులు చిందం రవి చల్ల చక్రపాణి, దుబాసి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ వేడుకల్లో నిమగ్నమైన ఎంపీ కడియం కావ్య

వరంగల్ ప్రతినిధి అక్టోబర్ 10 మేజర్ న్యూస్(సూర్య) తెలంగాణ ప్రజల కు ముఖ్యంగా అడపడుచులకు అతి పెద్ద పండుగ బతుకమ్మ పండుగ. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పూలను దేవతగా కొలిచే అరుదైన పండుగ.తీరొక్క పూలను తెచ్చి అందంగా పేర్చి ఆటపాటలతో భక్తి శ్రద్ధలతో ప్రకృతిని,పూలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని ఎంపి కడియం కావ్య అన్నారు.బతుకమ్మ పండుగ చివరి రోజైన సద్దుల బతుకమ్మ వేడుకలకు వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య భక్తి శ్రద్ధల తో బతుకమ్మ ను పేర్చుతూ నిమగ్నమైయ్యారు.చివరి రోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా ఎంపి స్వయంగా బతుకమ్మ ను పేర్చారు.ప్రతీ ఒక్కరూ సంతోషకరమైన వాతావరణంలో పండుగ జరుపుకోవాలని, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని బతుకమ్మ తల్లి ని కోరుకున్నారు.

## ముఠా మేస్త్రీ నుండి ఉపాధ్యాయుని గా





తొర్రూరు అక్టోబర్ 10 మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూరు మండలం మాటేడు గ్రామానికి చెందిన ఉడత లింగమ్మ సాయిలు లింగమ్మ పుత్రుడు వెంకన్న2024 తెలుగు పండిట్ డి ఎస్ సి మహబూబాబాద్ జిల్లా లో 6 వ ర్యాంక్ సాధించి స్కూల్ అసిస్టెంట్ జిల్లా 2వ ర్యాంక్ సాధించారు.పేదరికం నుండి కష్టపడి ముఠా కూలి నుండి ప్రభుత్వ ఉద్యోగం సాధించానని కన్న తల్లి తండ్రుల ను కన్న ఊరి నీ తన స్నేహితులను ఎన్నటికీ మరువనని అన్నారు

# పోయి రావమ్మ మా ఇంటి ఆడపడుచు గౌరమ్మ













## ఎన్టీఆర్ స్టేడియంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

## సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న పట్టణ ప్రముఖులు

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 10, మేజర్ న్యూస్ (సూర్య):- మహబూబాబాద్ పట్టణంలో ఎన్టీఆర్ స్టేడియంలోహాగురువారం ఆడపడుచులు పేర్చిన సద్దుల బతుకమ్మ లు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. బతుకమ్మల ముందు ఆడపడుచు గౌరమ్మ అంటూపాటలు పాడుతూ, కోలాటాలతో నృత్యాలు చేశారు. ఎంగిలి పూల నుండి మొదలుకొని 9వ రోజు వరకు బతుకమ్మ ఉత్సవాలు ఘనముగా నిర్వహించారు. అనంతరం నిజాం చెరువు వద్ద సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా పట్టణ ప్రముఖులు బతుకమ్మ తల్లి విగ్రహం దగ్గర పూలమాలవేశారు. ఆడపడుచులందరూ నిజాం చెరువు వద్ద గల బతుకమ్మ ఘాటులో గౌరమ్మను ప్రతిష్టింపజేసి పూజలు నిర్వహించారు. పోయి రావమ్మ మా ఇంటి ఆడపడుచు గౌరమ్మ అంటూ మహిళలు కోలాటాలతో, భక్తి పరవశంతో సాగనంపారు. సద్దుల బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, ఉమా మురళి నాయక్ , ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో,హాఅదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్,హామున్సిపల్ వైస్ చైర్మన్ మార్నెని వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ విజయ్ సారథి, మున్సిపల్ కమిషనర్ రవీందర్, డిఈ ఉపేందర్, తహసిల్దార్ భగవాన్ రెడ్డి,హా తదితరులు పాల్గొన్నారు.

# గౌడన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత





## -కాటమయ్య రక్ష కిట్ లను పంపిణి చేసిన ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ, అక్టోబర్ 10 ,మేజర్ న్యూస్,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్ని వర్గాల ప్రజలకు వృత్తి అదారిత కుటుంబాలకు అండగా ఉంటుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హనుమకొండ జిల్లా బి సి సంక్షేమం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌడ సోదరులకు కాటమయ్య రక్షా కిట్ లను పంపిణి చేశారు. పండుగ వేళ గౌడన్నలకు రక్ష కిట్ లను తన చేతుల మీదుగా పంపిణీ చేయడం అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వం తరపున అందిస్తున్న కిట్ వలన ప్రాణాపాయ స్థితుల నుంచి కాపాడటం చాలా ఆనందంగా ఉందన్నారు. గౌడ కులస్తులకు జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ హల్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి గౌడ్,జిల్లా అధ్యక్షులు శ్రీపతి గోపి, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెంట్ చంద్రశేఖర్, జిల్లా వెనుకబడిన శాఖ అధికారి రామ్ రెడ్డి, గౌడ్ కుల నేతలు, నాయకులు, ఎక్సైజ్ అధికారులుతదితరులు పాల్గొన్నారు.

# రుణాల పంపిణీ లక్ష్యం సాధించాలి





## - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ ప్రతినిధి, అక్టోబర్10,మేజర్ న్యూస్ (సూర్య): రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గురువారం సమీకత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరం లో గురువారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ మొదటి త్రైమాసిక సమావేశం, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు), రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్ లతో కలిసి కలెక్టర్ నిర్వహించారు. 2024-25,కు సంబంధించి ప్రాధాన్యత పంట రుణాలు, స్వయం సహాయక, ఎస్సీ, ఎస్టీ రుణాలు త్రైమాసికానికి 1000 కోట్లు కాగా, 1137, కోట్లు లక్ష్యాలు, సాధించారని, గడువు పూర్తయ్యేలోపు పంట రుణాల లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా రంగా ల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా, మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండిపోతున్నాయని అన్నారు. క్రమం తప్ప కుండా సమీక్ష జరుపుతూ, వంద శాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం వర్తింపజేసిన రుణమాఫీ ద్వారా అర్హులైన ప్రతి రైతు లబ్ధి పొందేలా చూడాలన్నారు. వ్యవసాయ శాఖతో పాటు, పశుసంవర్ధక, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర శాఖలతో సమన్వయం చేసుకుని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్ధిదా రులకు సకాలంలో రుణాలు అందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలన్నారు. రుణాలు తీసుకున్న వారు యూనిట్లు స్థాపించారా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని, సంబంధిత అధికారు లకు సూచించారు. తదుపరి సమావేశం నాటికి పరిస్థితిలో స్పష్టమైన మార్పు కనిపించాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని, సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దన్నారు. వీధి వ్యాపారు లకు విరివిగా ముద్ర రుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద రుణాలు అందించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్.బి.ఐ దేబోజి బర్వన్, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ ఆర్ సత్యనారాయణ మూర్తి, జిఎండిఐసి సత్యనారాయణ, డిఆర్డిఓ మధుసూదన్ రాజు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు







మహబూబాబాద్ ప్రతినిధి, అక్టోబర్10,మేజర్ న్యూస్(సూర్య)సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు,లు పాల్గొన్నారు.అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నెని వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ విజయ్ సారథి, మున్సిపల్ కమిషనర్ రవీందర్, డిఈ ఉపేందర్, తహసిల్దార్ భగవాన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ సంబరాలలో మహిళలు



ఖానాపురం అక్టోబర్ 10,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపూరం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సద్దుల బతుకమ్మ సంబరాలలో మహిళలు సంవత్సరంనికి ఒక్కసారి వచ్చే పండగా బతుకమ్మ తెలంగాణ సంప్రదాయానికి తెచ్చిన్న పేరు బతుకమ్మ అన్ని గ్రామాలలో మహిళలు తొమ్మిది రోజుల బతుకమ్మ పండగ చివరి రోజు సద్దుల బతుకమ్మ పండగకు తిరొక్క పువ్వుతో అందంగా పేర్చి రకరకాల ప్రత్యేకతలతో తో గౌరీ అమ్మవారి బతుకమ్మ మధ్యలో ఉంచి అంగరంగ వైభంగా నిర్వహించారు. బతుకమ్మతొమ్మిది రోజుల పాటుజరుపుకుంటారుమరియు శరద్ నవరాత్రి మరియు దుర్గా పూజ పండుగలకు అనుగుణంగా ఉంటుంది. ఇది మహాలయ అమావాస్య రోజున ప్రారంభమవుతుంది మరియు 9 రోజుల ఉత్సవాలు 'సద్దులబతుకమ్మ' లేదా 'పెద్దబతుకమ్మ'తో ముగుస్తాయి.బతుకమ్మతర్వాత బొడ్డెమ్మ , ఇది 7 రోజులపండుగ.బతుకమ్మ అనేదితెలంగాణ యొక్క రంగుల మరియు శక్తివంతమైన పండుగ మరియు ప్రతి ప్రాంతంలో ప్రత్యేకంగా పెరిగే పువ్వులతో మహిళలు జరుపుకుంటారు.ఈ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక.బతుకమ్మ శీతాకాలం ప్రారంభానికి ముందు వర్షాకాలం చివరి భాగంలో వస్తుంది. వారు యుద్ధంలో తమ వంద మంది కుమారులను కోల్పోయారు. అందుచేత వారు తమ కుమార్తెగా పుట్టమని లక్ష్మీదేవిని ప్రార్థించి పూజలు చేశారు. దేవతలు అది విని వెంటనే వారిని ఆదుకున్నారు. ఆమె పుట్టినప్పుడు, చాలా మంది పండితులు మరియు పండితులు రాజభవనంలో శిశువును సందర్శించారు మరియు బతుకమ్మ అని పిలవడం



ద్వారా ఆమెను ఆశీర్వదించారు లేదా కలకాలం జీవించండి. మండలంలో ఘనంగా మహిళాలు నృత్యాలు చేస్తూ వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు.





## దుర్గా దేవి అవతారంలో అమ్మవారు

### ఘనంగా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



పరకాల, అక్టోబర్ 10, మేజర్ న్యూస్: పరకాల పట్టణంలోని శ్రీ కనకదుర్గమ్మ, మదన పోచమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు గురువారం దుర్గ దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు అఖిల్ శాస్త్రి చేత ప్రత్యేక పూజల అనంతరం అన్నదాతలు ఆకునూరి నిర్మల - భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండి సారంగపాణి, దేవునూరి మేఘనాథ్, నాగెల్లి రంజిత్, ఇంగిలి వీరేష్ రావు, మూసినిపల్లి శివ ప్రసాద్, పచ్చిక శంతన్ రెడ్డి, కంచం రవితేజ, సత్యం, పింటు, దాసరి సాయి, మార్త రాజేంద్ర ప్రసాద్, రాకేష్, మధు, వరప్రసాద్,శివప్రసాద్, మనోహర్ ,పప్పులు ,మనోహర్,చిన్న, రామ్ చరణ్,సిద్ధు,తదితరులు పాల్గొన్నారు.



## పరకాలలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

### వర్షంతో కొద్దిసేపు ఇబ్బంది పడ్డ మహిళలు

### ఆట పాటలతో సందడి చేసిన మహిళలు, యువతులు, చిన్నారులు

పరకాల, అక్టోబర్ 10, మేజర్ న్యూస్ (సూర్య): సద్దుల బతుకమ్మ వేడుకలు గురువారం ఘనంగా పరకాలలో జరిగాయి. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా తీరొక్క పూలతో అందంగా పేర్చారు. పరకాల పట్టణంలోని పశువుల సంత ఆవరణలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. కలవారి కోడలు ఉయ్యాలో.. గౌరమ్మ గౌరమ్మ ఉయ్యాలో.. అంటూ ఆడి పాడారు. యువతులు, మహిళలు, చిన్నారులు దాండియా, కోలాటాలు ఆడారు.







మహిళలు ఒకరినొకరు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. మున్సిపల్ పాలకవర్గం ఆద్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

